# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం
12.01.2026


# శ్రీ వీరభద్ర స్వామి వారికి త్రిశూలార్చన నవకల శార్చన



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి జనవరి 11):**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం రోజున వీరభద్రుడికి ముందుగా గణపతి పూజ పుణ్యాహ వచనం నిత్యపాసన నవకల శార్చన ప్రారంభం చేసి మంటపంలో హోమాలు స్వామివారికి హారతి బలిహరణ మంత్ర పుష్పంతో మంటపంలో స్వామివారి త్రిశూలార్చన నవకల శార్చన పూజలు ఘనంగా వీరభద్రుడికి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు ఈ యొక్క స్వామివారి త్రిశూలార్చన నవకల శార్చన పూజ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వణ అధికారి పి కిషన్ రావు దేవస్థానం చైర్మన్ బొజ్జపూరి అశోక్ ఆలయ సిబ్బంది భక్తులు స్వామివారి సన్నిధిలో పాల్గొన్నారు.



# సూరారం ఆటో యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఆటో యూనియన్ నూతన కమిటీని ఆదివారం అధికారికంగా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ మరియు ఎల్కతుర్తి స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేశారు ఈ సమావేశంలో యూనియన్ నూతన కమిటీ బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షుడిగా హింగే భాస్కర్ అధ్యక్షుడిగా మౌటం చంద్రమౌళి ఉపాధ్యక్షుడిగా బుగ్గ తిరుపతి కార్యదర్శులుగా వేముల రమేష్ గడ్డం రమేష్ ప్రచార కార్యదర్శిగాఎండి ఇమ్రాన్ (చోటు)లను నియమించారు అలాగే కమిటీ సభ్యులుగా చల్లూరి వేణు భాస్కర్ సదానందం సంపత్ రమేష్ ఎండి హాజ్ ఇమ్రాన్ మల్లేశం ప్రవీణ్ సదాశివుడు సురేష్ వెంకటేష్ శంకర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తామని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ యూనియన్ సభ్యులను సన్మానించి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.




# నూతనత్రిశూల చౌరస్తా ప్రారంభోత్సవం

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ జనవరి 11:)**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం ముఖ ద్వారం నందు ఏర్పాటుచేసిన త్రిశూల చౌరస్తా వాటర్ ఫౌంటెన్ శ్రీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్వయంగా 20 లక్షల వ్యాయామంతో త్రిశూలం ఏర్పాటు చేయడం శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు ఒక ప్రత్యేక ఆకర్షణంగా చౌరస్తాలో త్రిశూలం నిర్మించడం వలనబ్రహ్మోత్సవాలకు తండోపతండాలుగా వస్తున్న భక్త జనవాహిలకుఎంతో ఆనందాన్ని కలిగిస్తూ ఒక ప్రత్యేక ఆకర్షణంగా ఉందని భక్తులు అభిప్రాయపడుతున్నారు వీరభద్ర స్వామి త్రిశూల చౌరస్తా వాటర్ ఫౌంటెన్ కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వీరభద్ర స్వామి భక్తులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సహా కమిషనర్ రామాల సునీత ఈవో కిషన్రావు దేవాలయ ఉప ప్రధానార్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు ఆలయ సిబ్బందిదేవస్థానం చైర్మన్ అశోక్ ముఖర్జీ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణలో మరోసారి ఘర్ వాపసీ రాజకీయాలు!

- ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలు మంచి రసపట్టులో? - మున్సిపల్ ఎన్నికలు ముగియగానే బిగ్ బ్లాస్టింగ్?- ఘర్ వాపసీ విషయంలో ప్రస్తుతం- ఎవరు ఎటువైపు?- అధికార,విపక్షాల మధ్య ఎత్తుకు పై ఎత్తులతో పొలిటికల్ గ్రౌండ్ హీట్? - రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో ఘర్ వాపసీ చర్చ?



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలు మంచి రసపట్టుగా సాగుతున్నాయి. అధికార,విపక్షాల మధ్య ఎత్తుకు పై ఎత్తులతో పొలిటికల్ గ్రౌండ్ హీటెక్కుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకోవడంతో ఆ పార్టీకి ఇచ్చిన గడువు ముగిసిందని ఇక ప్రజాక్షేత్రంలో పూర్తిస్థాయిలో ఎండగడుతామని ప్రతిపక్షాలు అల్టిమేటం ఇస్తుంటే గడిచిన పదేళ్లలో జరగని అభివృద్ధి, సంక్షేమం ఈ రెండేళ్లలో చేసి చూపామని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో పార్టీల బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రధాన పార్టీలు ప్రణాళికలు రచిస్తున్నాయి. దీంతో రాష్ట్ర రాజకీయాలు ఇప్పటి వరకు ఒక లెక్క ఇకపై మరో లెక్క అన్నట్లు పరిస్థితులు మారుతున్న నేపథ్యం. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఘర్ వాపసీ రాజకీయం హాట్ టాపిక్?గా మారింది. పార్టీ వీడి పలు పార్టీల్లో చేరిన వారికి తలుపులు తెరిచే ఉంటాయనే సంకేతాలు అన్ని ప్రధాన పార్టీలు ఇవ్వడంతో త్వరలోనే రాష్ట్రం రాజకీయ చదరంగంలో సంచలనం తప్పదా? అనే చర్చ వినిపిస్తోంది.

**మున్సిపల్ ఎన్నికల తర్వాత ప్రధాన పార్టీల ఘర్ వాపసీ మంత్రం:**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఆ తర్వాతా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆపై జీహెచ్ఎంసీ వంటి కీలక ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలంటే అంతకు ముందు ఈ ఎన్నికల్లో విజయం సాధించి పార్టీ పట్టును ప్రజాక్షేత్రంలో నిలుపుకోవడం అన్ని పార్టీలకు అనివార్యమైన పరిస్థితి. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్?గా రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఓ వైఫ ఘర్ వాపసీ పేరుతో ప్రధాన పార్టీలు తమ పాత మిత్రులకు గాలం వేసే పనిలో బిజీగా ఉంటే మరో వైపు కల్వకుంట్ల కవిత వంటి వారు కొత్త రాజకీయ పార్టీని ప్రకటించేందుకు కావాల్సిన కసరత్తు చేస్తున్నారు. దీంతో 2026 సంవత్సరం తెలంగాణ రాజకీయ చరిత్రలో అనేక పరిణామాలకు కేరాఫ్?గా నిలవబోతోందనే చర్చ సోషల్ మీడియాలో గుప్పుమంటోంది. ఈ క్రమంలో అన్ని పార్టీల ఆలోచనలు ఘర్ వాపసీ చుట్టూ తిరగడం ఆసక్తిగా మారుతోంది. మాజీ నేతలకు డోర్లు ఇంకా తెరిచే ఉన్నాయని గతంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రకటించగా, వివిధ కారణాలతో బీజేపీని వీడిన వారు తిరిగి వెనక్కిరావాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఇప్పటికే జిల్లాల్లో చేరికలను మొదలు పెట్టింది.

**ఘర్ వాపసీ విషయంలో ప్రస్తుతంఎవరు ఎటువైపు?**

ఘర్ వాపసీ విషయంలో ప్రస్తుతం సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. అన్ని పార్టీలు తమ పాత నేతలకు గాలం వేస్తుండటంతో ఏ నేత ఎటువైపు ఉండబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది. ఇందులో ప్రధానంగా చర్చ జరుగుతున్న వారిలో ఈటల రాజేందర్ కీలకంగా ఉన్నారు. ఈటల రాజేందర్ తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరబోతున్నారనే ప్రచారం సామాజిక మాధ్యమాల్లో జోరుగా వినిపిస్తోంది. గత కొంత కాలంగా బీజేపీలో జరుగుతున్న పరిణామాలు ముఖ్యంగా కేంద్రమంత్రి బండిసంజయ్? కు ఆయనకు మధ్య విభేదాలు తీవ్రతరం అవుతున్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఈటల రాజేందర్ కోసం బీఆర్ఎస్ లో కుర్చీ ఎదురు చూస్తోందని ఆయన తిరిగి బీఆర్ఎస్ వైపు ఆలోచిస్తున్నారని బీఆర్ఎస్ మద్దతుదారుల సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు ఇటీవల వైరల్?గా మారుతున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈటలతో పాటు మరికొంత మంది నేతల విషయంలో కేసీఆర్ సైతం వెనక్కి తగ్గారనే ప్రచారం తెరమీదకు వచ్చింది. అయితే పార్టీ మారడం అంత ఈజీ కాదని గతంలోనే ఈ తరహా ప్రచారాన్ని ఈటల ఖండించినా ఆయన విషయంలో ప్రచారం మాత్రం ఆగడం లేదు. ఇక ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం తనకు మంత్రి పదవి రాకపోతే తిరిగి బీజేపీ వైపు వెళ్లేందుకు ఆలోచిస్తున్నారనే ఉహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయా కారణాలతో కాంగ్రెస్?ను వీడిన వారిని తిరిగి వెన్కకి రప్పించేందుకు హస్తం పార్టీ ఇదివరకు నుంచే ప్రయత్నాలు చేస్తోంది.

**రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో ఘర్ వాపసీ చర్చ?**

రాష్ట్రంలో కాంగ్రెస్,బీఆర్ఎస్, బీజేపీలో ఘర్ వాపసీ చర్చ ఇలా ఉంటే మరో వైపు వచ్చే ఉగాది నాటికి కవిత కొత్త పార్టీ అనౌన్స్ చేస్తారనే టాక్ అందరిని ఉత్కంఠ పెడుతోంది. రాష్ట్రంలో కొత్త పార్టీలు పుట్టుకు వస్తే వాటి తాలుకా పరిణామాలు రాష్ట్ర రాజకీయాలను ఏ మేరకు ప్రభావితం చేస్తాయనేది కీలకంగా మారబోతున్నాయి. మొత్తంగా రాష్ట్రంలోని రాజకీయ పరిణామాల నేపథ్యంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల తర్వాత తెలంగాణ రాజకీయాల్లో ఓ బిగ్ బ్లాస్ట్ ఉండబోతోందా? సోషల్ మీడియాలో జరుగుతున్న ఊహాగానాల వెనుక రీజన్ ఇదేనా అంటే కాలమే సమాధానం చెప్పనుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు

# కోమటిరెడ్డి క్యారెక్టర్ పై వార్తలుకాంగ్రెస్ మరో తలనొప్పితెచ్చిన జగ్గారెడ్డి?

- రేవంత్ రెడ్డి కేబినెట్లో ఒక్కో మంత్రి ఒక్కోదారి అన్నట్లుగా వ్యవహారం?
- మంత్రులకు సంబంధించిన సీక్రెట్ విషయాలు మీడియా ఛానల్స్ లోకీ?
- కాంగ్రెస్ లోని వారే ఈ తతంగం నడిపిస్తున్నట్లు జగ్గారెడ్డి వ్యాఖ్యలు

**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త**



తెలంగాణ రాష్ట్రంలో రోజుకో సంఘటన తెరపైకి వస్తోంది. రేవంత్ రెడ్డి కేబినెట్లో ఒక్కో మంత్రి ఒక్కో దారి అన్నట్లుగా వ్యవహారం తయారైందిమంత్రులకు సంబంధించిన సీక్రెట్ విషయాలు నేరుగా మీడియా ఛానల్స్ లో వస్తున్నాయి. రేవంత్ రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్న మీడియా ఛానల్స్ లో కూడా వార్తలు వస్తున్నట్లు గులాబీ పార్టీ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే ఓ మహిళ ఐఏఎస్ అధికారికి సంబంధించిన న్యూస్ బయటకు రావడం పై తాజాగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. తనను అవమానించేందుకు ఇలాంటి వార్తలు క్రియేట్ చేశారని ఫైర్ అయ్యారు. ఈ అవమానం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటానంటూ కూడా హాట్ కామెంట్స్ చేశారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అయితే కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసలు కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి స్పందించడం జరిగింది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై వార్తలు వేయమని చెప్పిన వాడిని చెప్పుతో కొడతానంటే వార్నింగ్ ఇచ్చాడు జగ్గారెడ్డి. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక చరిత్ర అంటూ వెల్లడించారు. ఎంతో కష్టపడి అంచలంచలుగా ఎదిగిన నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని గుర్తు చేశారు. ఇలాంటి వార్తలు రాయమని ఎవరు చెప్పారని నిలదీశారు. కోమటిరెడ్డి మీద ఇలాంటి కథనాలు రాయాలని అలాగే వీడియోలు రిలీజ్ చేయాలని చెప్పిన వాడికి బయటకు వచ్చే దమ్ము ఉందా? అని ప్రశ్నించారు జగ్గారెడ్డి. దీంతో కాంగ్రెస్ లో ఉన్న మనిషే ఈ తతంగం నడిపిస్తున్నాడని, తెలిసే జగ్గారెడ్డి ఈ వ్యాఖ్యలు చేసినట్లు గులాబీ పార్టీ సోషల్ మీడియా కౌంటర్ ఇస్తోంది.

# కరీంనగర్ బ్రాహ్మణ ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్ డైరీ&క్యాలెండర్ ఆవిష్కరణ

## - ఐదుసంవత్సరాలనుండి కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయం

## - రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకటి మాధవరావు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



కరీంనగర్ పట్టణంలో డైరీక్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి బ్రాహ్మణ ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకటి మాధవరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్దలు మృత్యుంజయం శర్మ గారు అదేవిధంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ సుడా చైర్మన్ శ్రీ జీవి రామకృష్ణారావు హాజరు కాగా ఆ సంఘ ప్రతినిధులు శ్రీ శ రామ్మోహన్ గారి తో పాటు కరీంనగర్ ఏసిపి అడ్మినిస్ట్రేషన్ వెంకట టరమణ పాల్గొనగా పెద్ద సంఖ్యలో బ్రాహ్మణ బంధువులు హాజరైనారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఒకప్పటి బ్రాహ్మణ అనేకత్వం అనే మాటను పక్కనపెట్టి ఇప్పుడు ఐక్యంగా ముందుకు పోతున్నటువంటి తరుణంలో మనం మన ఉనికిని చాటుకోవాలని ఇందుకు అనుగుణంగా మన సంఖ్యా బలం తెలవడానికి గాను సభ్యత్వం చేయడం చాలా ముఖ్యమని ఎవరికి వారు బాధ్యతాయుతంగా పనిచేసి మన సంఖ్య తెలిసే విధంగా చూడాలని వారు కోరారు. ఈనాటి రాజకీయ వ్యవస్థలో మనము వందమంది ఉంటే వెయ్యి మందిని ప్రభావితం చేసే శక్తి మన బ్రాహ్మణులకు ఉన్నదని... ఇందుకు అనుకూలంగా మనం ముందు వెళ్లాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ బ్రాహ్మణులు పూజలు పునస్కారాల తోపాటు ఆర్థికంగా వెనుకబడి ఉన్న బ్రాహ్మణులకు మనం చేయూతని అందించే విధంగా వివిధ కార్యక్రమాలు చేపట్టాలని కూడా కోరారు.గత ఐదు సంవత్సరాల నుండి కరీంనగర్ పట్టణంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమని మాధవరావు ను కొనియాడారు..

# సీఎం ఆర్ ఎఫ్ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన భీమ్ భరత్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఆది వారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి (సిఎంఆర్ఎఫ్) సహాయ నిధి నుండి తెలంగాణ రాష్ట్ర సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యం లో మంజూరు అయిన చెక్కులను లబ్ధి దారులకి చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ లబ్ధిదారులకు అందజేశారు.....ఆయా వివరాలు చేవెళ్ళ , శంకర్ పల్లి , నవాబ్ పెట్ , మొయినాబాద్ , షాబాద్ మండలాల సంబంధించిన 60 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు...ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అనారోగ్యంతో బాధ పడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు .వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజక వర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , జన్వాడ మైసయ్య , చంద్రశేఖర్ , షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య , నర్సింలు , మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి , దామర్లపల్లి మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , వెంకటాపూర్ సర్పంచ్ అజయ్ రెడ్డి డైరెక్టర్ రామ్ రెడ్డి , సంతోష్ రెడ్డి , బద్రప్ప , పడాల రామ చంద్రయ్య , వెంకట్ రెడ్డి , సుభాష్ , మాధవ రెడ్డి , కేబుల్ రాజు , సురంగల్



వెంకట్ రెడ్డి చిన్న మంగళారం గోపాల్ , బొబ్బిల్గం మల్లేష్ , రుద్రారం విష్ణు వర్ధన్ రెడ్డి , నవాబ్ పెట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యకులు తలారి శేఖర్ , యావాపూర్ సర్పంచ్ శివానిల లక్ష్మణ్ , చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ ఇతర అనుబంధ అధ్యక్షులు, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించడంలో జర్నలిస్టు సంఘాలకు పూర్తి మద్దతు

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్

## - టియుడబ్ల్యుజే హెచ్ 143 నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు.

నీలగిరి వార్త ప్రతినిధి
(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద టియుడబ్ల్యుజే హెచ్ - 143 కుత్బుల్లాపూర్ నూతన కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్ లతో పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... జర్నలిస్టుల అభ్యున్నతికి, అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని, జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించడంలో జర్నలిస్టు సంఘాలకు తన వంతు మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. టియుడబ్ల్యుజే హెచ్ - 143 కుత్బుల్లాపూర్ నూతన కమిటీ నూతన కార్యవర్గం...గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి,



కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, సహాయ కార్యదర్శి జుట్టు సాయి, సూర్య చందర్, కార్యనిర్వాహక కార్యదర్శి, పెంటయ్య, సందీప్, కార్యవర్గ సభ్యులు శ్రీరామ రాజు, ,పి శివ, నిరుడి శివ, రవీందర్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శివాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేపాక వెంకట్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల తదితర జర్నలిస్టు పాల్గొన్నారు.

# విపత్తులు ఆపదల సమయంలో జనసేవ దళ్ కార్యకర్తల కృషి వెలకట్టలేనిది

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్.

నీలగిరి వార్త ప్రతినిధి
(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జన సేవా దళ్ శిక్షణ శిబిరాన్ని నేడు హెచ్ఎంటి గ్రౌండ్లో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్, జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్ లు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో అశాంతి చెలరేగిన సమయంలో జనసేవ దళ్ కార్యకర్తలు నిస్వార్థంగా అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించారని నేడు కూడా రానున్న రోజుల్లో వారి బాధ్యత మరింత పెరిగిందని కావున కార్యకర్తలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కోరడం జరిగింది. ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభ సందర్భంగా 15 వేలమంది కార్యకర్తలతో జనసేవ దళ్ కవాతును నిర్వహిస్తున్నామని దాంట్లో ఇక్కడి కార్యకర్తలు కూడా సన్నద్ధమై కవాతును జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ బహిరంగ సభకు 42 దేశాల నుండి విదేశీ ప్రతినిధులు వస్తున్నారని అదే విధంగా 5 లక్షల మంది కార్యకర్తలు వస్తున్నారని దాని ద్వారా ఈ దేశంలో రాష్ట్రంలో ఉన్న ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ బలం కలిసి వచ్చి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి మద్దతు తెలుపుతారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ కమ్యూనిజం బలహీన పడిందని వారికి ఖమ్మంలో జరిగే బహిరంగ సభ ద్వారా కమ్యూనిస్టుల బలం తెలుస్తుందని డబ్బు మద్యం పంపిణీ చేయకుండా



స్వచ్ఛందంగా లక్షలాది కార్యకర్తలు ఖమ్మంకి తరలివచ్చి ఎర్రవణాన్ని తలపిస్తారని కావున కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి మేడ్చల్ జిల్లా నుండి వేలాదిమంది కార్యకర్తలు జన సేవా దళ్ కార్యకర్తలు తరలిరావాలని కోరారు.లిఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించగా, ఇన్స్ట్రక్టర్ గా అనిల్ కుమార్ వ్యవహరించగా రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, హరినాథ్ రావు,సత్యప్రసాద్, కౌన్సిల్ సభ్యులు యాదగిరి, బాబు,నరసింహారెడ్డి, సల్మాన్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, బాబు శాఖా కార్యదర్శులు సహదేవరెడ్డి, కే వెంకటేష్, గిరిజన సమైక్య కార్యదర్శి స్వరూపసిపిఐ నాయకులు సహాయ కార్యదర్శి రాములు, కృష్ణ, రాములుమహేందర్,శ్రీనివాస్, బకర మల్లేష్, భీమేష్, రవి, సామెల్,యాదగిరి, అజీజ్ లతోపాటు 70 మంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మరియు సంక్రాంతి సంబరాలు

హయత్ నగర్ నీలగిరి వార్త :

సంక్రాంతి సంబరాలలో భాగంగా సంక్రాంతి సంబరాలు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మరియు సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు లెక్చరర్స్ కాలనీ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహముతో ముగ్గుల పోటీలో పాల్గొనడం జరిగింది, 40 మంది పోటీలో పాల్గొనగా మొదటి బహుమతి జె స్వప్న , ద్వితీయ బహుమతి ప్రణయ రెడ్డి , తృతీయ బహుమతి పి లావణ్య లకు ఇవ్వడం జరిగింది. మరియు పాల్గొన్న మహిళలందరికీ కన్సిలేషన్ ప్రైజ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పాల్గొన్నారు, ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ నేడు సమాజంలో సగభాగము మహిళలు ఉన్నారని, మహిళలు ద్వితీయ పౌరురాలు గాని కొనసాగుతుందని నేడు మహిళలు అన్ని రంగాలలో ముందుకెళుతుంటే నేటి పాలకులు మహిళలను మనుసంస్కృతి పేరున మహిళలను వంట ఇల్లు లక్కే పరిమితి చేయాలని ఆదిమ కాలము నాటి సమాజాన్ని తీసుకురావాలని కుట్రలు పన్నుతున్నదని ఈ కుట్రలకు వ్యతిరేకంగా సమాజంలో సగభాగం ఉన్న మహిళలను చైతన్యవంతంగా పోరాటాలు నిర్వహించి చట్టసభల్లో స్థానిక సంస్థల్లో మనకు రావలసిన కోటని పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎల్ అరుణ,



అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల సంధ్య, ఐద్వా రాష్ట్ర నాయకురాలు శశికళ స్థానిక నాయకులు రా సూరి ఐలమ్మ, చింతపల్లి మంజుల, వీరమల్ల కళావతి, కీసరి నర్సిరెడ్డి, రాసూరు బిక్షపతి,చింతపల్లి కృష్ణయ్య, చిట్యాల జనార్దన్ రెడ్డి, చిట్యాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు పెంపు

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

132 - జీడిమెట్ల డివిజన్ మహా నగర్ ఎస్టేట్స్ లో 8.74 లక్షల రూపాయలతో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పార్కుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించవచ్చుని, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, అధ్యక్షులు నార్ల కంటి కుమార్, ఉపాధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, సంయుక్త కార్యదర్శి కె. కవికాజ్, ఈశ్వర్ రావు, భాస్కర్ నాయుడు, కోశాధికారి సింగం ధర్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాదగిరి, వెంకటేశ్వరరావు, కె.రాజు, సంక్షేమ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కెపి.వినయ్, నార్ల కంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, కాలే గణేష్, బాల మల్లేష్, విజయ హరీష్, జయం చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ అధికారి జయరాజ్, సహాయ సంక్షేమ అధికారి చక్రధర్, ఒడ్డెర సంఘ నాయకులు ఎల్లయ్య , శ్రీనివాస్, ఆయా సంఘాల ప్రతినిధులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, నరేశ్ ,పవన్, స్వామి, అశ్వాక్ , శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పునర్ధర్శనం సదస్సులో 'తెలంగాణ సాహిత్యంలో తెలంగాణ చరిత్ర' పై డా. ఇడికోజు శ్రీనివాసాచారి పత్ర సమర్పణ

నీలగిరి వార్త:చండూరు/ హైదరాబాద్ జనవరి 11

భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ రాష్ట్రం మరియు కొత్త తెలంగాణ చరిత్ర బృందం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడిన “తెలంగాణ పునర్ధర్శనం” అనే సదస్సు శనివారం నాడు రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఈ సదస్సులో నల్గొండ జిల్లా చండూరు పట్టణ కేంద్రానికి చెందిన అధ్యాపకులు, పరిశోధకులు డా. ఇడికోజు శ్రీనివాసాచారి“తెలంగాణ సాహిత్యంలో తెలంగాణ చరిత్ర” అనే అంశంపై పరిశోధనాత్మక పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా డా. ఇడికోజు శ్రీనివాసాచారి తెలంగాణ సాహిత్యం కేవలం సృజనాత్మక వ్యక్తీకరణ మాత్రమే కాకుండా, ప్రజల సామాజిక జీవనం, చారిత్రక అనుభవాలు, పోరాటాలు, ఆశయాలకు ప్రతిబింబమని వివరించారు. అధికారిక చరిత్రకు భిన్నంగా, సాహిత్యం ప్రజల జీవితాల్లో నిలిచిన నిజమైన చరిత్రను ఎలా నమోదు చేసిందో ఉదాహరణలతో విశ్లేషించారు. ఆయన పత్ర సమర్పణకు సదస్సులో పాల్గొన్న మేధావుల నుంచి విశేష ప్రశంసలు లభించాయి.ఈ సందర్భంగా వక్తను ఘనంగా అభినందించగా, తెలంగాణ చరిత్రసాహిత్య అధ్యయనానికి ఈ పత్రం ఒక విలువైన దోహదమని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, మేధావులు రామోజు హరగోపాల్, మణికొండ వేదకుమార్, కుర్రా జితేందర్ బాబు,సంగనభట్ల నర్సయ్య,సంగిశెట్టి శ్రీనివాస్, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సదస్సు తెలంగాణ చరిత్రను ప్రజల కోణంలో తిరిగి దర్శించడానికి, సాహిత్యాన్ని చారిత్రక ఆధారంగా విశ్లేషించడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.



## 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదు కార్యక్రమంను వినియోగించుకోవాలి

- రంగారెడ్డి జిల్లా బిజెపి బీసీ మోర్చాఅధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఎ నగర్ లో శనివారం ఆదివారం రెండు రోజులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం ను నిర్వహించారు. స్థానిక యువత ఆకుల మన్యం, ఉమ్మగోని ప్రకాశ్ గౌడ్, డి బాలు, ఉమ్మగోని ప్రవీణ్ గౌడ్, సిద్దు, కురుమూర్తి, రమేష్ లు ఈ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమం కు హాజరైన రంగారెడ్డి జిల్లా బిజెపి బిసి మోర్చ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలి అని ఓటు హక్కు ద్వారానే స్ఫూర్తివంతమైన సేవా భావం ఉన్న ప్రజా ప్రతినిధులను ఎన్నుకోగలమని, అందుకోసం బాధ్యతగా ఓటు నమోదు చేసు కోవాలని ఈ ఓటరు నమోదు కార్యక్రమం ను మియాపూర్ డివిజన్ లోనీ అన్నీ కాలనీలలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశంను అందరూ వినియోగించు కోవాలని ఈ సందర్భంగా నాగేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్, గుండె గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్, జె రాము, పవన్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో పలు ఆలయాలలో అభిషేకములు, హోమకార్యక్రమాల నిర్వహణ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త.**

సోమనాథ్ ఆలయం పై1025 లో గజిని మహమ్మద్ దాడి చేసి ఈరోజు నాటికి 1000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అలాగే1951 లో పునర్నిర్మాణ జరిగి 75 పూర్తయిన సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్లోని ఐదు దేవాలయాలలో అభిషేకం, హోమం లను నిర్వహించడం జరిగింది అదేవిధంగా అన్నప్రసాద వితరణ చేయడం కూడా జరిగింది. మియాపూర్ విలేజి శివాలయంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ మక్త మహబూబ్ పేట విలేజ్ గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్, ఓంకార్ నగర్ లలో పారనంది నాగులు ఆధ్వర్యంలో న్యూ కాలనీ మియాపూర్ శివాలయంలో పత్తి బసవ శివ ఆధ్వర్యంలో అలాగే నడిగడ్డ తండ మియాపూర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మనోహర్, రవిగౌడ్, శ్రీను రవీందర్ నాయక్, సిద్ధూ, శ్రీధర్, రాము, రవీందర్, వెంకట్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది.



# 'కియా'పై భారత మార్కెట్ విశ్వాసం

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**ఎల్బీనగర్, నీలగిరి వార్త (జనవరి 11) :**

భారత మార్కెట్ పై కియా దీర్ఘకాలిక నిబద్ధతను కలిగి ఉంటుందని ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంగ్వీ , ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నాగోల్ సర్కిల్ లో ఆటోమోటివ్ కియా వాహనాన్ని రాజీవ్ సంగ్వీతో కలిసి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. హైదరాబాద్లో ఆవిష్కృతమైన బిగర్, బోల్డర్, ప్రోగ్రెసివ్ ఆల్-న్యూ కియా సెల్టోస్ ధర 10.99 లక్షల నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. కొత్త తరం ఎస్‌యూవీ కొనుగోలుదారుల కోసం రూపొందించిన ఆల్-న్యూ కియా సెలోస్, డిజైన్, స్పేస్, సేఫ్టీ, టెక్నాలజీ పరంగా మిడ్ సైజ్ ఎస్యూవీ విభాగంలో కొత్త ప్రమాణాలను కలిగి ఉంటుందన్నారు. తొలిసారిగా ప్రవేశపెట్టిన కియా గ్లోబల్ కె3 ప్లాట్ఫాం- మెరుగైన భద్రత డ్రైవింగ్ లో అధునాతన భద్రత ,ఇంటెలిజెంట్ డ్రైవ్ ఆటోనమస్ ఫీచర్లతో లెవల్ 2, అలాగే బలమైన 24 స్టాండర్డ్ సేఫ్టీ ప్యాక్ కలిగి ఉంటుందన్నారు. ఆల్-న్యూ కియా సెలోస్ను 10.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభపు ధర ఉంటుందన్నారు. గ్లోబల్ కే ప్లాట్ ఫార్మ్, ఆకర్షణీయమైన డిజైన్, ఆధునిక భద్రతా డిజిటల్ ఫీచర్లతో కూడిన ఆల్-న్యూ సెలోస్ ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రంగా నర్సింహగుప్తా, చింతల అరుణా సురేందర్ యాదవ్, బీజేపీ నాయకులు, కియా మోటార్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## మల్కాజిగిరి జిల్లా పరిషత్ స్కూలులో ఘనంగా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాలలో వివిధ సంవత్సరాల్లో చదువుకున్న వేలాది మంది పూర్వ విద్యార్థులు హాజరై పాత జ్ఞాప కాలను నెమరు వేసుకున్నారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, ఎన్సీసీ (చీజఙ) సార్‌గా, అలాగే ప్రధానో పాధ్యాయుడిగా సుమారు 30 సంవత్సరాల పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన హనుమయ్య సార్‌ను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. విద్యార్థుల జీవితాలను మలిచిన గురువుగా హనుమయ్య సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా అందరూ కొనియాడారు.

హనుమయ్య సార్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో 30 ఏళ్ల పాటు తెలు గు ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి విలువలను నేర్పించారు. అనంతరం స్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వర్తించి పాఠశాల అభివృద్ధికి కీలక పాత్ర పోషించారు. ఇటీవల జరిగిన సర్ప ంచ్ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన హనుమయ్య సార్‌కు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గురువు నుంచి ప్రజాప్రతినిధిగా ఎదిగిన ఆయన ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి 1957 సంవత్సరం నుంచి




2025 సంవత్సరం వరకు మల్కాజిగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజ రయ్యారు. పాఠశాలలో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ విద్యార్థులతో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒక్కచోట చేరడంతో పాఠశాల ప్రాంగణం భావోద్వేగ వాతావరణంతో నిండి పోయి ంది. గురుశిష్యుల అనుబంధానికి నిదర్శ నంగా నిలిచిన ఈ సమ్మేళనం అందరిలో చిరస్మరణీయంగా మిగిలిందని పాల్గొన్న వారు తెలిపారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీ కలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీ లలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వ హించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ , 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగు తుంది. దీనిలో భాగంగా ఆదివారం ఆదర్శ్ నగర్ కాలనీ రోడ్డు నెంబరు 2లో , బాలాజీ నగర్ శారదా హైస్కూల్ దగ్గర మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిం చడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయి బాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీ కరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవు తున్నాయి. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొన సాగించేందుకై ఈ పోటీలు నిర్వహి స్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉం టాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేర తాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకా దులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుం టాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక




గర్భకోశవ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. ఈ పోటీలలో 25 ం 25 మంది మహిళలు పాల్గొన్నారు. విజయలక్ష్మి కస్తూరి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకు రాళ్ళు రాణి, వరలక్ష్మి , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ ప్రభుత్వ భూముల కబ్జా పై హైడ్రా నజర్

- కఠిన చర్యలు ఫెన్సింగ్ ఏర్పాటు..





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ మక్తా మహబూబ్ పేట్ సర్వేనెంబర్ 44 లో ఆక్రమణలపై హైడ్రా అధికారులు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. ఈ స్థలంపై గత కొన్నాళ్లుగా వివాదాలు నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారంటూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే సబ్ రిజిస్టర్ ను సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ఆయన పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం సర్వేనెంబర్ 44 లో కబ్జాలకు గురైన స్థలం చుట్టూ భారీ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది ఫెనింగ్స్ వేశారు. సర్వే నంబర్ 44 లో 15 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని కాపాడారు. ఇదే సర్వే నంబర్లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవుతున్నట్టు హైడ్రా ప్రజావానికి గతంలో ఫిర్యాదులు కూడా అందాయి. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు గతంలోనే 5 ఎకరాలను స్వాధీనం చేసు కున్న హైడ్రా.. మియాపూర్ బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా ఉన్న చెరువు కట్టపై 200ల మీటర్ల మేర వేసిన 18 షెట్టర్లను హైడ్రా గతంలోనే తొలగిం చింది. తాజాగా మక్తా మహబూబ్ పేటలోని సర్వే నంబరు 44లోని ప్రభుత్వ భూమికి సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్లతో పాటు సంబంధిత సబ్ రిజి స్ట్రార్ సస్పెన్షన్ కు సంబంధించిన వార్తల నేపథ్యంలో హైడ్రా మరోసారి విచారణ చేపట్టింది. తప్పుడు పత్రాలతో అక్కడి 43 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు ప్రయ త్నాలు జరుగుతున్నట్టు నిర్ధారించుకున్న హైడ్రా. 159 సర్వే నంబర్ లోని భూమి పత్రాలతో సర్వే నంబర్ 44లోని ప్రభుత్వ భూమిలో ఎకరన్నర వరకూ కబ్జా చేసిన ఇమ్రాన్ అనే వ్యక్తిపై ఇప్పటికే కేసు నమోదు చేసింది. స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేశారు. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా సిబ్బంది బోర్డులు ఏర్పాటు చేశారు. మియాపూర్ లో జి హెచ్ ఎం సి నుండి మొదలైన ఫిర్యాదులు కలెక్టర్ ఆఫీస్ లకి చేరి చివరికి హైడ్రా దృష్టిలో పడి చర్యలు తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హైడ్రా ఆధ్వర్యంలో కబ్జాలపై సత్వరం చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

## రోడ్డుపై కిడ్నాప్ జరిగితే పోలీస్ అధికారులు రహదారిని మూసివేయడం ఏంటి..?





- పోలీస్ అధికారుల తీరుపై కూన శ్రీశైలం గౌడ్ ఆగ్రహం
- సమస్యను మంత్రి శ్రీధర్ బాబు, సి పి దృష్టికి తీసుకెళ్తానని వెల్లడి

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజు లరామారం సర్కిల్ పరిధిలో పాత గాజులరామారం డివిజన్ లోని కైసర్ నగర్ కు ఆనుకుని ఉన్న ఎలిప్ ఇండస్ట్రీస్ కి వెళ్లే రహదారిని పోలీస్ వారు మూసి వేయడంతో దానిని ఆదివారం కుత్బుల్లా పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించండి జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ రహదారి సుమారు 20 సంవత్సరాల నుండి ఉందని ఈ రహదారి ద్వారా కైసర్ నగర్, దేవేందర్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్, మహదేవపురం, గాజులరామారం, బాలయ్య నగర్ ల నుండి అనేకమంది సుమారు 3000 మంది వరకు డ్యూటీలకు వెళ్తారని, కైసర్ నగర్ కు ఆనుకుని హెచ్ ఏ ఎల్ వెంచర్ ఉందని ఇందులో ఎలిప్ ఇండస్ట్రీకి వెళ్లే రహదారి లో గతంలో ఒక కిడ్నాప్ జరిగి ందని అందుచేత పోలీస్ అధికారులు ఈ రహదారిని మూసివేయడం జరిగిందని అన్నారు. ఈ మార్గం ద్వార డ్యూటీలకు వెళ్లే చుట్టుపక్కల కాలనీ వారందరూ ఈ సమస్యను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని అందుచేత ఈరోజు ఈ రహదారిని పరిశీలించడానికి రావడం జరి గిందని తెలియజేశారు. వెంటనే పోలీసు అధికారులతో కూడా మాట్లాడటం జరి గింది. ఈ విషయాన్ని ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి మరియు సిపి గారి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఈ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అధికారులు ఇలా చేయడం వలన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉన్న బస్తి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దహన సంస్కారాలలలో అన్ని తానైన గండూరి కృపాకర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రజలకు ఏ ఆపదొచ్చిన ముందుండి అన్ని తానే నిలిచే ప్రజానాయకుడు గండూరి కృపాకర్. శనివారం కృష్ణానగర్ కాలనీ లో అద్దె ఇంటిలో ఉంటున్న ఆర్యవైశ్య సంతతికి చెందిన చెన్నూరు వెంకటేశ్వర్లు గుండెపోటుతో మరణించడంతో ఇంటి యజమాని దహన సంస్కారాలకు అనుమతి ఇవ్వక పోవడం తో బంధువులు, మిత్రులు గండూరి కృపాకర్ ను సంప్రదించగా ఆయన తన వార్డు ప్రజలకు ఉచితంగా ఏర్పాటుచేసిన తన వాటర్ ప్లాంట్ లో ఆశ్రయం ఇచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆదివారం స్వయంగా పాడే మోసి దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు ముందుండి తమ సేవలను అందించారు. ఎన్నికల సమయంలోనే ప్రజలను ఉపయోగించుకునే రాజకీయ నాయకులకు భిన్నంగా గత పది సంవత్సరాలుగా రాజకీయాలకు అతితంగా ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ ముందు వరుసలో నిల్చున్నారు. నిజమైన ప్రజా నాయకుడు గండూరి కృపాకర్ అంటూ కొనియాడుతున్నారు. వీరు కులమతాలకతీతంగా ఏ పండుగలు జరిగిన, ఏవరికీ ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి తన సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మరణించిన వారినీ స్మశాన వాటికకు తీసుకపోవడానికి




ఉచితంగా వైకుంఠ రథాలు ఏర్పాటు చేసినట్టుగానే సూర్యాపేటలో అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న వారి కుటుంబ సభ్యలలో ఎవరైనా మరణించినట్లయితే దహన సంస్కారాలు చేసుకోనే విధంగా ప్రభుత్వం వైకుంఠ భవనాలు నిర్మించాలని కోరారు..

## ఎమ్మెల్సీ పీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్.హెచ్.ఆర్.సి రాష్ట్ర బృందం

**దేవరకొండ నీలగిరి వార్త**

ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలియజేయడం కోసం రాష్ట్ర కమిటీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సమయం కేటాయించాలని అడగడంతో ఆదివారం ఆయన ఆహ్వానం మేరకు ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర బృందం గాంధీభవన్ లో సమావేశం అయింది. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ ని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్ బృందం శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎన్ హెచ్ ఆర్సి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్ సమావేశమయ్యారు. ఎన్ హెచ్ ఆర్ సి ప్రజా సమస్యలపై పై చర్చ నిర్వహించి ఆయనతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, రాష్ట్ర కార్యదర్శి రిటైర్డ్ ఇండస్ట్రియల్ అసిస్టెంట్ కమిషనర్ పోలే విజయకుమార్ ,నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్ది శెట్టి సత్యనారాయణ , తో పాటు చర్చలలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, పిసిసి జనరల్ బాడీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సుధాకర్ విజన్ క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

- వంటల పోటీలునేటి ఉదయం 10గంటలకు విద్యానగర్ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సుధాకర్ విజన్ క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు విద్యానగర్ లోని శ్రీ రామలింగేశ్వర దేవాలయం వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, వంటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐపిఈ సింగరికొండ రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యానగర్ ని రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద జరిగే ముగ్గుల పోటీలు వంటల పోటీలలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి వెట్ గ్రైండర్, రెండవ బహుమతి మిక్సీ, మూడవ బహుమతి కుక్కర్ ను శ్రేష్ట హాస్పిటల్ వారి సహకా రంతో అందజేస్తామని తెలిపారు. అలాగే వంటల పోటీలలో విజేత లకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు చీరలను గండూరి షాపింగ్ మాల్ యజమాని గండూరి క్రపాకర్ సహకా రంతో అందజేస్తామని, ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శివసాయి మార్కె టింగ్ సోలార్ ఎనర్జీ వారి ఆధ్వర్యంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ పోటీలలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐపిసిలు




పబ్బతి వేణుమాధవ్, బిక్కుమళ్ల కృష్ణ, వెంపటి శబరినాథ్, గో సేవ జిల్లా ఇంఛార్జ్ కలకోట లక్ష్మయ్య, ఆర్ ఎస్ కలకోట అనిత, ఆర్ సి నాగరాజు, శ్రీరంగం రాములు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా కమిటీసభ్యులు కోల ఆంజనేయులు
- వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లైములు తక్షణమే పరిష్కరించాలి.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 11**

మునగాల:మండలపరిధిలోని తాడ్వాయి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు.ఈసందర్భంగా జిల్లాకమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు, కోల ఆంజనేయులు,లు మాట్లాడుతూ 2026 సంవత్సరంలో జిల్లాలోని నిర్మాణరంగ కార్మికుల కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా జిల్లాలో అనేక పెండింగ్ క్లైములు సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా పేరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేసి, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండలప్రధాన కార్యదర్శి అల్లి నాగరాజు, చిలువేరు రాంబాబు,అనపర్తి రాంబాబు,బాల ఉపేందర్, మునుకుంట నాగయ్య, కోట సైదిరెడ్డి, కోల చందర్రావుతో పాటు మహిళా కార్మికులు కోల స్రవంతి, బెల్లి మణమ్మ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# మిద్దె తోటల సాగుతో సంపూర్ణ ఆరోగ్యం

- డాక్టర్ సుమతి, కి చెందిన పక్రృతి పెరటి తోటలో ఖమ్మం సి.టీ.జి. గ్రూప్ ఆధ్వర్యంలో విద్య సాగుదారుల ఆత్మీయ సమావేశం
- మిద్దె తోటల సాగుతో సంపూర్ణ ఆరోగ్యం మిద్దె తోటల నిపుణుడు కే శ్రీనివాస్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 11**

మునగాల:మిద్దె తోటల సాగుతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఖమ్మం కు చెందిన మిద్దె తోటల సాగు నిపుణుడు కే. శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలో డాక్టర్ సుమతికి చెందిన ప్రకృతి పెరటి తోటలో కోదాడ, ఖమ్మం సీ టీ జీ గ్రూపు ఆధ్వర్యంలో మిద్దె సాగుదారుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్బంగా పట్టణాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఇంటిపై కూరగాయలు సాగు చేసుకోవాలన్నారు. రోజు రోజుకూ కూరగాయల సాగులో రాసాయణాల వినియోగంతో ప్రాణాంతక రోగాలు సోకుతున్నాయాన్నారు. మిద్దె తోటల సాగుతో కూరగాయల ఖర్చు ఉండదన్నారు.మిద్దె తోటల సాగులో సహజ సిద్ద మెలకువలు వివరించారు.అనంతరం నడిగూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త కిసాన్ సేవారత్న అవార్డు గ్రహీత మొలుగూరి గోపయ్య మాట్లాడుతూ,మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం





చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సుమతి, రోజా,కరుణ, రమ, మంజుల, పద్మ, కరుణాకర్, కోదాడ, ఖమ్మం సీ టీ జీ గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "ఖమ్మం కపిల్ చిట్ ఫండ్ బ్రాంచ్ నందు" ఎండి రాజ్ కుమార్ చేతులమీదుగా

- "కోదాడ కపిల్ చిట్ ఫండ్ టాపర్అవార్డు అందుకుంటున్న" గుడిపాటి కనకయ్య"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 11**

మునగాల:మండలపరిధిలోని బరాఖాతీగూడెం గ్రామానికి చెందిన గుడిపాటి కనకయ్య, కోదాడ కపిల్ చిట్ ఫండ్ కంపెనీ, లో పని చేస్తూ ఈరోజు కపిల్ చిట్ ఫండ్ ఎండి రాజ్ కుమార్, తో ఖమ్మం బ్రాంచ్ నందు జరిగినటువంటి మీటింగ్ లో కపిల్ చిట్ ఫండ్ కోదాడ బ్రాంచ్ టాఫర్ అవార్డు అందుకోవడం జరిగిందని, ఈ టాపర్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, ఇంకా ముందు ముందు,కపిల్ చిట్ ఫండ్ కోదాడ బ్రాంచ్ నందు, ఇంకా ఎక్కువ కష్టపడి ప్రథమ స్థానంలో ఉండాలని ఉద్దేశంతో దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాను, అని ఆయన అన్నారు, ఈ అవార్డు వచ్చినందుకు కోదాడ బ్రాంచ్ కపిల్ చిట్ ఫండ్, మేనేజర్, కి మరియు సిబ్బందికి చిట్ ఫండ్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఈ సందర్భంగా వారు పేపర్ ప్రకటన ద్వారా తెలిపారు.






## మునగాల ప్రభుత్వ ఆసుపత్రిలో వారం రోజుల పాటు 24 గంటల వైద్య సదుపాయం

- 11 నుంచి 17 వరకు నిరంతర ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని
- మునగాల ప్రాథమిక వైద్యఅధికారిడాక్టర్ రవీందర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 11**

మునగాల:మండలప్రజలకు శుభవార్త. మునగాల ప్రభుత్వ ఆసుపత్రిలో 11వ తారీకు నుండి నుంచి 17వ తేదీ వరకు వారం రోజుల పాటు 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉండనుందని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రవీందర్ తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ వారం రోజుల్లో రోజూ, రాత్రి అనే తేడా లేకుండా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండి అత్యవసర చికిత్సలు, సాధారణ వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు చిన్నపాటి అనారోగ్య సమస్యలకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందేలా ఈ చర్య ఉపయోగపడుతుందని డాక్టర్ రవీందర్ పేర్కొన్నారు. జ్వరాలు, జలుబు, రక్తపోటు, షుగర్, గర్భిణీ మహిళలకు అవసరమైన పరీక్షలు, అత్యవసర చికిత్సలు ఈ సమయంలో అందిస్తామని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. ప్రజలఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఈ 24 గంటల సేవలు అందిస్తున్నామని తెలిపారు.మునగాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడుతున్న ఈ వారం రోజుల ప్రత్యేక వైద్య సేవల కార్యక్రమం మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.







# చైనా మాంజ దారంతో ప్రమాదం

- వాహనదారులకు, పిల్లలకు, పక్షులకు, తీవ్ర గాయాలు అయ్యే ప్రమాదం ఉన్నది

- ఎస్సై బి ప్రవీణ్ కుమార్ - "సంక్రాంతి సెలవులకు సొంత ఊర్లకు వెళుతున్నారా దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలి"

- మునగాలఎస్సై బి ప్రవీణ్ కుమార్



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 11**

మునగాల: సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగిరేసేటప్పుడు చైనా మాంజ భారాన్ని వాడటం ప్రమాదకరమని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. చైనా మాంజ వల్ల వాహనదారులు, పక్షులు, పిల్లలకు, తీవ్ర గాయాలు అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.మునగాల మండల ప్రజలకు విజ్ఞప్తి సంక్రాంతి సెలవులకు సొంత ఊర్లకు వెళ్లేవారు, దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలి, ఇండ్లకు తాళాలు వేసి వెళ్లేవారు బంగారము ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలని కోరారు. ప్రయాణ సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని, ఆయా ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేస్తామన్నారు, మీ మీ గ్రామాలలో అనుమానితులు కనిపిస్తే డయల్ 100కు సమాచారాన్ని ఇచ్చి పోలీసులకు సహకరించాలని ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రైతులకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు నాబార్డ్ సహకారంతో పిలుపు సంస్థ తోడ్పాటు

**నీలగిరి వార్త: యాదాద్రి భువనగిరి జనవరి 11**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లిలో రైతులకు నాబార్డ్ సహకారంతో పిలుపు సంస్థ ద్వారా రైతులకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవడానికి 20వేల రూపాయలతో ఉచితంగా అందించింది. గ్రామాల్లో కోతుల బెడద వల్ల రైతులు వరి, పత్తి తప్ప వేరే పంటలు వేసుకోలేకపోతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తినడానికి పప్పు దినుసులు గాని కూరగాయలు గాని పండించే వారే కరువవుతారని గ్రహించి వారికి సోలార్ పెన్సింగ్ పరికరాలు అందించింది. క్లైమేట్ ప్రూఫింగ్ ప్రాజెక్ట్ లో భాగంగా ఇది చేయొచ్చని గమనించి వీటిని అందించామన్నారు. ఈ సోలార్ ఫెన్సింగ్ వేసుకోవడం వల్ల మేము వేసుకున్న పంటలు కోతుల వల్ల గాని అడవి జంతువుల వల్ల గాని ఎటువంటి నష్టం కలగడం లేదని రైతులు సంతోషిస్తున్నారు. కూరగాయల పంట చేపట్టి లాభాలు గడిస్తున్నట్లు చెప్పారు. ముందు ముందు పంటల మార్పిడి చేసి రక రకాల పంటలు వేస్తామన్నారు. ఇది రైతులకు ఎంతో ఉపయోగకరమని ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి కూరగాయలు, పండ్ల తోటలను ప్రోత్సాహించాలని పలువురు రైతులు కోరారు.





# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్

కేఎల్ఆర్ వ్యవసాయ క్షేత్రంలో రంగారెడ్డి జిల్లా కీలక నాయకుల సమావేశం

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడించడమే ధ్యేయంగా ముందుకు సాగాలని నిర్ణయం.

**శంషాబాద్. జనవరి 11. నీలగిరి వార్త:**

.రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్ ) వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం జిల్లా నాయకుల కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, పార్టీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి చల్లా నరసింహారెడ్డి, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ అనితా రెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోడిగంటి చంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే విధానం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేయడంపై విస్తృతంగా చర్చించారు. అలాగే పార్టీ సంస్థాగత బలోపేతం, కేడర్ సమన్వయం, స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నేతలు సూచించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ సమావేశం మున్సిపల్ ఎన్నికల దిశగా పార్టీకి మరింత ఉత్సాహాన్ని, స్పష్టమైన కార్యాచరణను అందించిందని పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.



# చిన్న శ్రీశైలం యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జక్కుల శ్రీనివాస్ యాదవ్

- చిన్న శ్రీశైలం యాదవ్ ను దేవరకొండకు రావాల్సిందిగా ఆహ్వానించిన శ్రీనివాస్ యాదవ్

**దేవరకొండ నీలగిరి వార్త**

నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమంలోజూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లల నవీన్ యాదవ్ తండ్రి వల్లల చిన్న శ్రీశైలం యాదవును అఖిల భారత యాదవ మహాసభ మాజీ సైనికుల కన్వీనర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి దేవరకొండకు ఆహ్వానించి యాదవ సమాజ ఐక్యతకు మరింత బలోపేతం చేయడంలో తన వంతు సహకారం అందించాలని మర్యాదపూర్వకంగా చిన్న శ్రీశైలం యాదవును కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ యాదవ జాతిని ఒక తాటిపై తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అలాగే యాదవ జాతికి ఏ చిన్న సమస్య ఎదురైనా తాను అండగా ఉంటానని హామీ ఇస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా జక్కుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఐక్యత బలోపేతం కోసం చిన్న శ్రీశైలం యాదవ్ కృషి చేస్తున్నారని తెలిపారు. యాదవుల సంఘటితంతో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల ఆదర అభిమానాలను చూరగొని జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లలో గెలవడం పట్ల శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. చిన్న శ్రీశైలం యాదవ్ను దేవరకొండకు రావాల్సిందిగా జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఆహ్వానించారు.



# టిఆర్ పి ఆద్వర్యంలో ఘనంగా నియోజకవర్గం స్థాయి ముగ్గుల పోటీలు

## - సూర్యాపేట చరిత్రలో 500 పైగా పాల్గొన్న మహిళలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి, నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద టిఆర్ పి ఆద్వర్యంలో నియోజకవర్గం స్థాయి ముగ్గుల పోటీలను నిర్వహించారు. టిఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ప్రతి ముగ్గు ను పరిశీలించి, రంగురంగుల ముగ్గులను అద్భుతంగా వేసిన మహిళకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల మతాలకు సంబంధం లేకుండా ముగ్గుల పోటీలకు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని అన్నారు. సూర్యాపేట చరిత్రలోనే అత్యధికంగా మహిళలు పాల్గొన్నారని చెప్పారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి ఫ్రిడ్జ్ ను గీత గెలుపొందారు. రెండవ బహుమతి వాషింగ్ మెషీన్ ను విజయ, మూడవ బహుమతి వాటర్ ప్యూరిఫైయర్ ను కళ్యాణి , నాలుగవ బహుమతి మిక్సర్ గ్రైండర్ ను శిరీష, ఐదవ బహుమతి రైస్ కుక్కర్ ను స్వాతి గెలుపొందారు. విజేతలకు వట్టె జానయ్య బహుమతులు అందజేశారు. పోటిలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, లింగస్వామి, సైదులు, ఆవుల అంజయ్య, మంజుల గౌడ్, వర్రే కవిత, నారాయణదాసు కవిత, సేవ్య నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.










# భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి మున్సిపల్ మాజీ బీజేపీ కౌన్సిలర్ లు విలేకరుల సమావేశం నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ సందర్భంగా 34 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల సుజిత భరత్ మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి పాలన అంతం కోసం వెంకట రమణా రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు. ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి అవినీతి రహిత పాలన కోసం బీజేపీకి అవకాశం ఇవ్వండి. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో అవినీతి పెచ్చుమీరింది. ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కబ్జాలకు గురయ్యాయి. ఎమ్మెల్యే కాక ముందు చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా భూ కబ్జాలపై 5 వేల దరఖాస్తులు వచ్చాయి. ఇంకా దరఖాస్తులు రాని కబ్జాలు అనేకం ఉన్నాయి. గతంలో 10-20 కోట్ల అభివృద్ధి చేసి 100 కోట్ల భూముల కబ్జాలు చేశారు. ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్యే ఉన్నాడని అవినీతి జరగడం లేదు.. భూ కబ్జాలు తగ్గాయి. ప్రజలు గుండెమీద చేయి వేసుకుని ప్రశాంతంగా జీవిస్తున్నారు. బీజేపీ నుంచి గెలిచిన ఒక్క కౌన్సిలర్ కూడా అవినీతికి పాల్పడలేదు. అవినీతి ఆలోచన ఉన్నవాళ్లు బీజేపీలో ఎక్కువ కాలం కొనసాగలేరు. కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లను సృష్టిస్తోంది. వాటి ద్వారా మున్సిపల్ కైవసం చేసుకునేందుకు కుట్ర చేస్తోంది. ఇతర పార్టీల నుంచి డబ్బు మద్యం ఆశచూపి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నిస్తారు. గెలిచాక ప్రజలను దోచుకుని అడ్డదారిలో సంపాదిస్తారు. బీజేపీ నుంచి సాదాసీదా వ్యక్తులే పోటీలో ఉంటున్నారు. భూ కబ్జాలు కావాలా..? అవినీతి రహిత అభివృద్ధి కావాలా..? పట్టణ ప్రజలు ఆలోచించాలి. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో లేదు. కామారెడ్డి మున్సిపాలిటీలో బీజేపీకి అవకాశం ఇవ్వండి.మున్సిపల్ ఫ్లోర్ లీడర్ , పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఓటరు జాబితా తప్పులతడకగా మారిందని ధర్నా చేసాం. షెటర్లు, షాపింగ్ మాల్స్, లాడ్జీలపై వందల ఓట్లు ఉన్నాయి. గతంలో బీఆర్ఎస్ ఇదే కుటిల ప్రయత్నాలు చేసింది. కమిషనర్ కు చెప్పినా పట్టించుకోవడం లేదు. మున్సిపల్ ఓటర్ జాబితాలో తప్పులపై అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా రేపు మున్సిపల్ ముట్టడి చేపడుతున్నాం. ప్రతి బీజేపీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి.



# భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో హలో కామ్రేడ్. చలో ఖమ్మం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హలో కామ్రేడ్. చలో ఖమ్మం. నినాదంతో కొత్త బస్టాండ్ నుండి కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ సాయుధ పోరాట అమరవీరు డు మరియు కామ్రేడ్ సిపిఐ కామారెడ్డి రాష్ట్ర సీనియర్ నాయకులు వీఎల్ నరసింహ రెడ్డి కి రంగాచారి విగ్రహానికి. మరియు వారి ఫోటోలకు పూలదండలతో భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా నాయకులు కార్మిక ప్రజా సంఘ నాయకులు ఇవాళ నివాళులు అర్పించడం జరిగింది. ఈ భారీ ర్యాలీకి ముఖ్యఅతిథిగా సిపిఐ. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ హాజరై మాట్లాడుతూ. రంగాచారి. వీఎల్ నరసింహారెడ్డి కామారెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర వారిదని నిరుపేదలకు ఇండ్ల పంపిణీ 22 ప్యాకేజ్ గోదావరి జలాల మరియు డిగ్రీ కళాశాల ఆస్తుల విషయంలో ప్రతి కార్మికునికి ప్రతి పేదవాళ్ళకి ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించిన చరిత్ర వారిదని వారిది వారసత్వంగా కుటుంబం మొత్తం కమ్యూనిస్టుల నాయకత్వంలో పోరాటాలు నిర్వహించాలని నిత్యం ప్రజా సమస్యలు పోరాటాలు నిర్వహించారని తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడు రంగాచారని కామారెడ్డి ప్రాంతానికి వీరిద్దరూ ఒక ఉద్యమ బిడ్డలని ఆమె అన్నారు ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభ 5 లక్షమంది ప్రతినిధులతో భారీ ప్రదర్శన ఉంటుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ప్రతి పేదవారికి కార్మికులకు పని భద్రత ఉండాలని కార్మిక రైతు చట్టాలను వ్యతిరేకించాలని కార్మికులకు పని గంటలు పెంచిన కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని అలాగే పెంచిన ధరలను తగ్గించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందని ఆమె అన్నారు ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని గ్రామీణ ప్రాంతంలో చదువుకున్న యువకులకు ఉద్యోగాలు లేక అన్ని రంగాలను ప్రైవేటుపరం చేసిన పరంగా హైదరాబాద్ ప్రాంతాలు లాంటి వలస వెళ్లడం గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతుందని ఈ ఐదు రోజుల జాతర సందర్భంగా ప్రజా సమస్యలు రేషన్ కార్డు పెన్షన్లు నిత్యవసర ధరలు రైతుల సమస్యలు రైతులు తప్పుడుబడ్డ పాస్తు పుస్తకాలను సరిచేయాలని స్వామినాథ కమిటీ ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని రైతుబంధులు అర్హులకు కౌలు రైతులకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి కోటి అన్న పదేళ్లు గడుస్తున్న లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేని పరిస్థితి కనబడుతుందని ఆమె అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అదేవిధంగా కామారెడ్డి జిల్లా బిక్కనూ ర్. మండల కేంద్రంలో కెమికల్ ఫ్యాక్టరీ నిర్మించాలని చూస్తున్న కంపెనీ యజమాన్యాలు ప్రజల అభిప్రాయం ప్రజలకు హాని కలిగించే విధంగా ఉన్నాయని వాటిని కమ్యూనిస్టు పార్టీగా పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఇప్పటికైనా కమ్యూనిస్టు పార్టీల కార్మిక సంఘాల అభిప్రాయం జిల్లా కలెక్టర్ తీసుకోవాలీ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఐదు రోజులపాటు జిల్లాలో ప్రచార జాత నిర్వహించి అనేక సమస్యలు పరిగణానికి తీసుకొని 18న జరిగే బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం జరుగుతుంది కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలు ఆయనకు తెలియజేస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ. సిపిఐ. కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్. జిల్లా నాయకులు ఎం లక్ష్మణ్. నర్సింగరావు రాజిరెడ్డి హైదర్ ఈశ్వర్ మల్లేష్ హనుమాన్లు ప్రవీణ్ శివప్రసాద్ జి రాజు ఎండి . రఫీక్. మహిళా నాయకురాలు లక్ష్మి సంగం పూజ దేవయ్య పద్మ వై దశరథం. జమున భారతి రజియా బేగం హసీనా బేగం రాధమ్మ. సత్యం. పర్వీనా బేగం ఈ ముగింపు కార్యక్రమంలో సుమారుగా సిపిఐ అనుబంధ సంఘం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కృషి

## - ఎం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ ఎం ఎల్ ఏ రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని కీర్తి గార్డెన్స్‌లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మొదటగా విశ్వకర్మ భగవాన్ పూజతో ప్రారంభమై పూజ అనంతరం స్వర్గస్తులైన విశ్వబ్రాహ్మణులకు సంతాపం తెలిపారు. అనంతరం ఎం ఎల్ ఏ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే అన్ని కుల వృత్తులను ఆదరిస్తూ వృత్తి భద్రత కల్పిస్తుందని అన్నారు. సీ ఎం రేవంత్ రెడ్డి కుల వృత్తుల అభివృద్ధి కి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారం అందజేస్తానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఏర్రోజు బిక్షపతి చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నౌండ్ల సంతోష్ చారి , నందిపేట రవీంద్ర చారి , తల్లోజు చెన్నయ్య చారి మాట్లాడుతూవిశ్వబ్రాహ్మణ కుల వృత్తులపై జరుగుతున్న దోపిడీని అరికట్టి, వృత్తి భద్రత కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ కల్పించాలని, విశ్వబ్రాహ్మణ వృత్తికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాల నిపాలక మండలి నియామకం చేయాలని ఇతర కులాలకు వృత్తి భద్రతకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తున్నట్లే, విశ్వబ్రాహ్మణులకు కూడా కల్పించాలని అన్నారు.. ప్రభుత్వం స్పందించని యెడల విశ్వబ్రాహ్మణులు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో వరంగల్ జిల్లా అధ్యక్షులు మాటూరు రమేష్ చారి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు శృంగారపు వెంకటేశ్వర చారి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుపాములపర్తి వేణుగోపాల చారి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బండోజు ఉపేంద్ర చారి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సతీష్ చారి, ములుగు జిల్లా అధ్యక్షులు రాజన్న చారి, తో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులుమహిళా అధ్యక్షురాలు నాగారం కవితా రాణి,సుజాత తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో అదునాతన వైద్య సేవలందిస్తున్న నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 37వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 114మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో, పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అందువలన ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కోసం నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ పాటుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్, ట్రస్ట్ సభ్యులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, తోట వెంకటరావు,షేక్ జమాల్ పాషా,, దండా సూర్యనారాయణ, వాలంటీర్ సేవలు అందించినమంకెనపల్లి నరసింహారావు, ,.కొత్త సోమశేఖర్ , కొత్త రాణి,దండా సైదారావు,, షేక్ అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం,సామాల మల్లికార్జున్,, వసుంధర ఒకేషనల్ కాలేజ్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




# సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులను తిప్పి కొట్టాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు
- వరంగల్ లో సిపిఐ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ దేశ సంస్కృతి, సాంప్రదాయాలపై మతోన్మాద విష సంస్కృతిని ఎదిరించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం వరంగల్ శివ నగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ ఎదుట ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆద్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతుల పంపిణీ కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలను గౌరవించే సంస్కృతిని పెంపొందించాలని, కార్పోరేట్ శక్తుల కనుసన్నల్లో మహిళలను మార్కెట్ వస్తువులుగా చిత్రీకరిస్తూ మహిళలపై చేస్తున్న దాడులను తిప్పికొట్టాలని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ శక్తుల విష సంస్కృతి పెరిగి మహిళలపై దాడులు నిత్యకృత్యంగా మారాయని అన్నారు. అనాదిగా జరుపుకుంటున్న పండుగలను కూడా బిజెపి తన స్వార్థ రాజకీయాలకు ఉపయోగించుకుంటూ మతం రంగును పులిమే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ప్రజల విశ్వాసాలపై, నమ్మకాలపై, తీసుకునే ఆహారం,కట్టుకునే బట్టలపై జరుపుతున్న నియంతృత్వ చర్యలను వ్యతిరేకించాలన్నారు. బీజేపీ తీసుకుని వస్తున్న మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వాల నియంత్రణ లేకపోవడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని,దీంతో మహిళలు పండుగను జరుపుకునే పరిస్థితి కూడా లేదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు వంట గ్యాస్ ధరను భారీగా పెంచడంతో పేద, మద్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై మహిళలు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు మంద సదాలక్ష్మి , జిల్లా నాయకులు పాలక కవిత, తాళ్లపల్లి రహేలా,సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చంద్రకళ, గన్నారపు రమేష్, గుండె బద్రి, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి సుంకరి భవాని,షభానా,అక్బర్ పాషా, లాడెళ్ల శరత్, ఓర్సు రాజు, స్వేత తదితరులు పాల్గొన్నారు.



# 20వ డివిజన్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన

## - కార్పొరేటర్ గుండేటి నరేందర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆదివారం కాశిబుగ్గలో 20 వ డివిజన్లో కొత్త రోడ్డు 50 లక్షలవర్కులు ప్రారంభించిన 20 వ డివిజన్ కార్పొరేటర్ గుడ్డేటి నరేంద్ర కుమార్ ఏఈ మురళీకృష్ణ,వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ ఈశ్వరయ్య, తెలంగాణ ఉద్యమకారుడు కోడారి రవి, బిజెపి నాయకులు కోట సతీష్, మడిపల్లి నాగరాజు, జన్ను వేణు, సింగారపు చిరంజీవి, పెండ్యాల కొమురయ్య, బూర నటరాజ్ నాయకుల కార్యకర్తలు వాడ ప్రజలు పాల్గొని కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.



# శ్రీ గోవిందరాజుల స్వామి గుట్ట ఆలయ ఆవరణలో

## - 14న జరిగే శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

చరిత్రకు నిలయమైన మన వరంగల్ నగర నడిమధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీ భూ నీలాదేవి సతీసమేత శ్రీ గోవిందరాజ స్వామి పరమ పవిత్రమైన దివ్య సన్నిధానం అందు ధనుర్మాస ఉత్సవాలు ఎంతో వైభవాపీతంగా నిర్వహించబడుతున్నది ముఖ్యంగా ఈ ధనుర్మాస ఉత్సవాల్లో చివరి రోజు దివి 14/1/2026 బుధవారం ఉదయం 11 గంటలకు మన గోవిందరాజుల గుట్ట మెట్ల ప్రాంగణమందు శ్రీ గోదాదేవి మాత కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయటం జరుగుచున్నది ఆదివారం ఉదయం గోవిందరాజుల గుట్ట మెట్ల ప్రాంతాన శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవ ప్రచార రతాన్ని అదేవిధంగా కళ్యాణ మహోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడినది పై కార్యక్రమంలో ఆలయ అర్చకులు వరయోగుల ప్రసాద్. లక్ష్మణ స్వామి. చక్రపాణి స్వామి ప్రచారకర్తలు. దుబాసి అశోక్. కందాల యాదగిరి. బండా శ్రీనివాస్. శిర బోయిన యాదగిరి. స్వామివారి కర సేవకులు షాబోదు సాయి తేజ పటేల్. తోట సత్యం. దేవాలయ సిబ్బంది శ్రీనివాస్ లతోపాటు భక్తులు విచ్చేసి శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ ప్రచార రతాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కు శ్రీ గోవిందరాజులు స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వరియోగల శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ అతి పురాతనమైన శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం నందు ఈ ధనుర్మాస ఉత్సవాలు కొన్ని దశాబ్దాలుగా ఎంతో వైభవంగా నిర్వహించ బడుతున్నాయని ముఖ్యంగా శ్రీ గోవిందరాజు స్వామి ఉత్సవమూర్తుల ఆలయమందు ఈ ధనుర్మాస నెల రోజులు ప్రాతాకాలం ముందే స్థానిక మహిళలు కులాలకు అతీతంగా పెద్ద ఎత్తున మంగళ హారతులతో విచ్చేసి ఆ గోదాదేవి తల్లి రచించి పాడిన 30 పాసారాలను ప్రతినిత్యం ఒకటి చొప్పున 30 రోజులు స్వామివారి సన్నిధానంలో వారు మృద మధురమైన గానాలతో ఆలపిస్తూ చివరిగా 30వ పాసారాన్ని శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో ముగిస్తూ ఉంటారు తెలియజేశారు.



# వరంగల్ సంక్రాంతి సకల కలల క్రాంతి పురస్కారం 2026 ముగింపు కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లో పోతన నగర్ ఆడిటోరియం తెలంగాణ భాషా సంస్కృతికి శాఖ సౌజన్యంలో జబీ కల్చర్ ఆర్ట్స్ సొసైటీ నిర్వాకులు జడల శివ హరిత ఆధ్వర్యంలో వరంగల్ సంక్రాంతి సకల కలల క్రాంతి పురస్కారం 2026 ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి జ్యోతి ప్రజ్వల చేసి అనంతరం విజేత కళాకారులకు బహుమతులు అందజేశారు అనంతరం రాజనాల శ్రీవారి మాట్లాడుతూ జడల శివ హరిత దంపతులను గత 30 సంవత్సరాల గా జీదీ ఆర్ట్స్ సొసైటీ ద్వారా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారులను వెలిగి తీశారని రాజనాల కొని ఆడారు ఈ కార్యక్రమంలో మగ్రి పెల్లి రవి. ఆడెపు రవీందర్. చిప్ప వెంకటేశ్వర్లు. సింగర్ రాము. శ్రీనివాసు హరినాథ్ హరిప్రియ తో పాటు వందల కళాకారులు పాల్గొన్నారు.




# ఖో ఖో, కబడ్డీ క్రీడల కు ప్రభుత్వం ప్రోత్సాహం






- గ్రామీణ యువత క్రీడల వైపు మళ్లింపు.- నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఖో ఖో, కబడ్డీ క్రీడల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల వైపు మళ్లింపు చేస్తున్నారని, దానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి అన్నారు. ఆదివారం సాయంత్రం హన్మకొండ జిల్లా కేంద్రంలో నీ ఖాజీపేట రైల్వే స్టేషన్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో 58వ నేషనల్ ఖో ఖో ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంబించారు. గత ప్రభుత్వం క్రీడలను పట్టించు కాలేదని వారు అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా క్రీడల వైపు మళ్లించాలని రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహం ఇస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 79 ఖో ఖో జట్లు దాదాపు 1500 మంది క్రీడా కారులు పాల్గొనగా ఆదివారం సాయంత్రం టెస్ట్ మ్యాచ్ మ్యాచ్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్ గోవింద శర్మ, రాష్ట్ర క్రీడల శాఖ అడ్వైసర్ జితేందర్ రెడ్డి, ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, ఫైనల్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే లు దొంతి మాధవ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, నేషనల్ స్పోర్ట్స్ అథారిటీ సభ్యులు సుదర్శన్ విఠల్, ఉట్నూర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి వరంగల్ జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ డెవలప్ మెంట్ కోసం ఒక కోటి యాభై లక్షల రూపాయలు విడుదల చేయాలని కోరగా మంత్రి వాకాటి శ్రీహరి వెంటనే స్పందించి సరిఅయిన ప్రణాళిక రూపొందించాలని వెంటనే మంజూరి చేస్తాన్ని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల వైపు మళ్లించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో వారిని ప్రోత్సాహం ఇచ్చి నేషనల్ స్పోర్ట్స్ ఆడే విధంగా తయారు చేస్తున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# టీవీ పబ్లిక్ స్కూల్ సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీల్లో వైశాలినికి ప్రథమ బహుమతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలోని కరీమాబాద్ కి వీ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిగా జడల వైశాలిని, కే సాహితి, బి. సహస్ర, రెండో బహుమతిగా డి శ్రీహర్షిని, కె ఆశ్రిత తృతీయ బహుమతి పొందారు.



# రాష్ట్రంలో నివాసయోగ్య నగరంగా ఖమ్మం

- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- 54వ డివిజన్ లో ఎన్టీఆర్ పార్క్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

జనవరి11:

రాష్ట్రంలో నివాస యోగ్య నగరంగా ఖమ్మం ముందు వరుసలో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి ఆదివారం ఖమ్మం నగరం 54వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పార్క్ ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన పార్క్ ను మంచిగా నిర్వహణ చేస్తూ, ఇంకనూ కావాల్సిన సిసి కెమెరాలు, గ్రాస్ కార్పెట్ తదితరాలను సమకూర్చుకోని అభివృద్ధి పర్చుకోవాలన్నారు. రోడ్లను ఆక్రమించుకోవద్దని, పేదలకు గృహ వసతి కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రోడ్ల విస్తరణకు సహకరించాలని అన్నారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు పెట్టడంతో సమస్యలు వస్తున్నాయని, అధికారుల ప్లాన్ ప్రకారం సహకరించాలని అన్నారు. ఇబ్బందులు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చిన విస్తరణతో అభివృద్ధి తో పాటు వ్యాపారాలు మంచిగా జరుగుతాయని అన్నారు. కొంత మందికి ఇబ్బంది కల్గిన, ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. తెలంగాణ లో ఖమ్మం నగరం ఒక్కటే నివాసయోగ్య నగరంగా మారిందని, శాంతి భద్రతలు, పచ్చదనం, పరిశుభ్రత పాటిస్తే అంత అభివృద్ధి సాధ్యమని అన్నారు. జాతీయ రహదారులు ఖమ్మం మీదుగా వెళుతున్నాయని, రాబోయే కొద్దీ రోజుల్లో రాజమండ్రి కి గంటన్నర, హైదరాబాద్ కు రెండున్నర గంటల్లో వెళ్లొచ్చని అన్నారు. ప్రజలు రోడ్ల వెడల్పుకు సహకరిస్తే, ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, రోడ్ల వెడల్పుతో వ్యాపారం అభివృద్ధితో పాటు, నగరం అందంగా ఉంటుందని మంత్రి అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యంగా వుండే నగరం అందించే బాధ్యత అందరిపై ఉందని, కాలుష్యం తగ్గించాలని, నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన పనులు నగరంలో చేపడుతున్నామని, ఈ పనులను స్థానిక నాయకులు, అధికారులు



ప్రత్యేకంగా పర్యవేక్షించి నాణ్యతతో, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. ఖమ్మం నగర జనాభా 5 లక్షలకు చేరిందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సరఫరా, నూతన డ్రెయిన్ లు, రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలను చేయాలని, దీనికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 54వ డివిజన్ నందు 93.70 లక్షల రూపాయలతో పార్క్ అభివృద్ధి చేశామని అన్నారు. అన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు, నగరంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు అన్నారు. నగరాన్ని పచ్చదనం తో, పరిశుభ్రంగా ఉంచేలే సహకరించాలని తెలిపారు. నగరంలోని అన్ని డివిజన్లలో ఫుట్ పాత్, పార్కుల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా భోగి మంటలు, భోగి పండ్లతో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, కార్పొరేటర్లు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, డిఇ ధరణి కుమార్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కివి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలుగు రాష్ట్రాల ముఖ్యంగా తెలుగు వారికి సంబంధించి అతి ముఖ్యమైన పండుగలు ఒకటి సంక్రాంతి మన కాలగమనాన్ని అనుసరించి జరుపుకునే ఈ ముఖ్యమైనటువంటి పండగ సంక్రాంతి దీని విశిష్టతను విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేస్తూ సంక్రాంతి పర్వదినం యొక్క విశిష్టత ప్రాముఖ్యతను, విద్యార్థులకు తెలిసేలా సంక్రాంతి సంబరాలు కివి పాఠశాలలో అంబరాన్నంటాయి ఇట్టి కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అందమైన రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించడం జరిగింది ఇట్టి సందర్భంలో విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజిని ఇతర అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ముమ్మర ప్రచారం భారీ ఏర్పాట్లుశతాబ్ది ఉత్సవ ముగింపు సభకు సన్నద్ధమవుతున్న ఖమ్మం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

జనవరి 11:

భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు విస్తృత ప్రచారం జరుగుతుంది. అదే రీతిలో -సభను జయప్రదం చేసే క్రమంలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. లక్షలాది మంది ఈ సభకు హాజరు కావడంతో పాటు 15వేల మంది జనసేవాదళ్ కార్యకర్తలు నగర వీధుల్లో కవాతు చేయనున్నారు. జనసేవాదళ్ కార్యకర్తలతో పాటు ప్రదర్శనలో పాల్గొనే -సిపిఐ కార్యకర్తలు, ప్రజా సంఘాల బాధ్యులు కుడిచేతితో జెండా పట్టుకుని ఎడమ చేయి పైకెత్తి నినదించే రీతిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు 40వేల జెండాలను సిద్ధం చేస్తున్నారు. గడిచిన వారం రోజులుగా పార్టీ కార్యాలయంలో సిపిఐ కార్యకర్తలు కర్రలకు జెండాలను అమర్చే పనిలో నిమగ్నమయ్యారు. మరో పక్క ఖమ్మం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా భారీ ఫ్లెక్సీలు, కటౌట్లను ఏర్పాటు చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ నేపథ్యం, పోరాట చరిత నేటి తరానికి తెలియజేయడంతో పాటు దేశ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, పాలకుల వైఖరి ప్రజా పోరాటాల అవసరాలను తెలియజేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిచ్చేవిధంగా ప్రత్యేకంగా కటౌట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 13న ఖమ్మం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా భారీ బెలూన్లను ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్నారు. 14న జిల్లా వ్యాప్తంగా ఇంటింటిపై ఎర్రజెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలను సంసిద్ధులను చేశారు. ఇప్పటికే జీపుజాతాలు ద్వారా రెండు దఫాలు జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించగా ఇప్పుడు అన్ని గ్రామాల్లోనూ ఆటోల ద్వారా శతాబ్ది - సంబురాల ముగింపు సభ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మరో పక్క 40 దేశాల నుంచి హాజరయ్యే ప్రతినిధులకు ఆహ్వానం పలకడంతో పాటు సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులకు స్వాగత బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నారు. 12న కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. మొత్తంగా ప్రచార కార్యక్రమాలతో ఒక పక్క ప్రచారం మరో పక్క ముమ్మర ఏర్పాట్లతో సభను జయప్రదం చేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా యావత్ యంత్రాంగం నిమగ్నమైంది.



# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా

- ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలు
- ప్రారంభించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లో రంగసాయ పేట లో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలను2026 ప్రారంభించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి టాస్ ఏసి పోటీలను ప్రారంభించి క్రీడాకారులతో కరచారం చేసి క్రీడాకారులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ పోటీల నిర్వహకులు సి. తరుణ్,పి. సందీప్, డి కిషోర్, ఆర్కెదిలీప్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# జిల్లా పాలనాధికారి చొరవతో అనాధ పిల్లలకు జ్ఞానవిహారం

- సాలార్జంగ్ మ్యూజియం సందర్శనతో సృజనాత్మకతకు వెలుగులు"



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా బాలసదనంలో నివసిస్తున్న 65 మంది అనాధ పిల్లలకు జ్ఞానంతో కూడిన అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పిల్లల్లో సృజనాత్మకత, చరిత్ర, కళలు, సంస్కృతి మానవ పరిణామానికి సంబంధించిన అంశాల పై రియల్-లైఫ్ క్లాస్‌రూమ్ అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ లోని ప్రఖ్యాత సాలార్జంగ్ మ్యూజియానికి ఒక రోజు విద్యా విహారయాత్రను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తేదీ: 10-01-2026, 65 మంది అనాధ పిల్లలను సాలార్జంగ్ మ్యూజియానికి పంపించడం జరిగింది. మ్యూజియంలో ప్రదర్శించబడిన అపురూపమైన చారిత్రక కళాఖండాలు, రూపకళా వస్తువులు, పురాతన వస్త్రాలు, ఆయుధాలు, శిల్పకళా నమూనాలు పిల్లలను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్శన ద్వారా పిల్లలు భారతదేశం, ప్రపంచ చరిత్రకు సంబంధించిన విలువైన అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం పొందారు.మ్యూజియం సంద ర్శన అనంతరం పిల్లలకు సాలార్జంగ్ మ్యూజియం మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో రుచికరమైన భోజనంతో పాటు బహుమతులను కూడా అందజేశారు. మ్యూజియం సిబ్బంది పిల్లలకు ప్రతి గ్యాలరీ గురించి వివరంగా తెలియజేస్తూ, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ఇలాంటి విద్యా విహారయాత్రలు పిల్లల్లో సానుకూల పరిశీలన దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా, ఆవిష్కరణ భావనకు బీజం వేస్తాయి. రూపకళా వస్తువులను ప్రత్యక్షంగా చూడడం ద్వారా వారి ఆలోచనా శక్తి విస్తరిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహిస్తాం" అని పేర్కొన్నారు.ఈ విద్యా విహారయాత్ర అనాధ పిల్లలకు కేవలం ఒక ప్రయాణమే కాకుండా, వారి జీవితాల్లో జ్ఞానం, ప్రేరణ ఆశను నింపిన ఒక మధుర అనుభవంగా నిలిచింది.



# సంక్రాంతికి కోడిపుంజులు సై సిద్ధమవుతున్న బరులు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు:సంక్రాంతి సందర్భంగా మూడు రోజులు భారీ ఎత్తున కోడిపందాలు నిర్వహించడానికి సర్వం సిద్ధమవుతుంది. కోడిపందాలు నిర్వహణకు బరుల సిద్ధం చేస్తున్నారు. కొవ్వూరు నియోజకవర్గం లో కొవ్వూరు, తాళ్లపూడి చాగల్లు మండలాల్లో పలు గ్రామాల శివారులలో బరులు సిద్ధం చేస్తున్నారు. మరోపక్క కోడిపందాలతో పాటు గుండాట ఆడేందుకు లక్షల్లో అంతర్గత ఒప్పందాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే పోలీసులు సంక్రాంతి పండగను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని కోడిపందాలు గుండాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి ప్రచా రాలు చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు అండతో పందెం రాయులు తమ పని యథావిచ్చిగా చేసుకుంటూ పోతున్నారు. ప్రతీ ఏటా ఈ తంతు మామూలే కోర్టు కుదరదు అనడం, ప్రజలు సాంప్రదాయం అనుకోవడం, నాయకులు బిరులు నిర్వహించడం అధికారులు చోద్యం చూడడం అన్నీ షరా మామూలే . ఎప్పుడూ ఆపిన ముచ్చటి లేదు.. ఆగిన పందెం రాయుడు లేదు..

# 25 వార్డులో మాజీ కౌన్సిలర్ గూడూరి లక్ష్మీ మధు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పట్టణంలోని 25వ వార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీలు మహిళల ఉత్సాహం మధ్య ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ గూడూరి లక్ష్మి మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో వార్డులోని మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను చాటారు. సాయి బాబా గుడి రోడ్డులో నిర్వహించిన ఈ పోటీల అనంతరం విజేతలకు నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఇందులో భాగంగా ప్రథమ బహుమతిని బి. శివాని, ద్వితీయ బహుమతిని కె. అక్షయ, తృతీయ బహుమతిని మానస, నాలుగవ బహుమతిని రాజశ్రీ మరియు ఐదవ బహుమతిని డి. వర్షిత గెలుచుకున్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా 5016 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 3016 రూపాయలు, తృతీయ బహుమతిగా 2016 రూపాయలతో పాటు ఇతర బహుమతులను గూడూరి లక్ష్మి మధు అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గూడూరి లక్ష్మి మధు గతంలో కౌన్సిలర్ గా ఉన్న కాలం నుండి నేటి వరకు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. వార్డు అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా పండుగ సమయాల్లో ఇలాంటి పోటీలు నిర్వహించి మహిళల్లో స్ఫూర్తి నింపడం అభినందనీయమని పేర్కొన్నారు. కాలనీ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారు పొందుతున్న ఆదరణ మున్ముందు కూడా కొనసాగాలని కాలనీవాసులు ఆకాంక్షించారు. గూడూరి లక్ష్మి మధు మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే తన ప్రధాన ఉద్దేశమని, పండుగ వేళ కాలనీవాసులందరూ ఒకే కుటుంబంలా కలిసి సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. తనపై నమ్మకంతో ఆదరిస్తున్న కాలనీవాసులం దరికీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# నేడే మెగా రక్తదాన శిబిరం,జాతీయ అవార్డుల కార్యక్రమం

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త.**

కామారెడ్డి రక్తదాతల సమూహం 19 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వివేకానంద జయంతి సందర్భంగా లక్ష్మీదేవి గార్డెన్స్ నిజాంసాగర్ రోడ్డు నందు సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం,మధ్యాహ్నం ఒకటి గంటల నుండి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మరియు జాతీయ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసే రక్త దాతలకు ప్రశంసా పత్రాలను కామారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు మరికొంతమంది అతిథులు ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరుగుతుందని,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్నారని వారి ప్రాణాలను కాపాడడానికి కామారెడ్డి జిల్లా యువత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు వేద ప్రకాష్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ గంప ప్రసాద్ పర్ష వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

# ఎల్లారెడ్డి బిజెపికి గట్టి షాక్.. పార్టీకి రాజీనామా చేసిన నాయకుడు కొండంగారి రాములు

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**



ఎల్లారెడ్డి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీలో సుదీర్ఘ కాలంగా క్రమశిక్షణ గల కార్యకర్తగా, సేవలందిస్తున్న కొండశీగారి (ప్యాలాల్) రాములు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని బిజెపి మండల అధ్యక్షుడికి పంపించారు. వ్యక్తిగత కారణాలతో నిష్క్రమణగత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న రాములు, అనివార్య వ్యక్తిగత కారణాల వల్లనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ప్రాథమిక సభ్యత్వానికి స్వస్తిపార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు, తాను నిర్వహిస్తున్న అన్ని బాధ్యతల నుండి తక్షణమే తప్పుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ధన్యవాదాలు తన రాజకీయ ప్రయాణంలో సహకరించిన తోటి నాయకులకు, కార్యకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలుపుతూనే, తన రాజీనామాను తక్షణమే ఆమోదించాలని కోరారు.ఎల్లారెడ్డి ప్రాంతంలో ప్యాలాల్ రాములు సుపరిచితులైన రాములు రాజీనామా చేయడం ఇప్పుడు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన తదుపరి అడుగు ఎటువైపు అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# వైభవంగా ముగ్గుల పోటీలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని కలెక్టరేట్ రోడ్డులోని టీ.ఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల పురస్కరించుకొని ఆదివారం ముగ్గుల పోటీలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, అతిథిగా బీసీ సంక్షేమ అధికారిని భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులు, వివిధ సందేశాత్మకంగా వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి అని ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఆడ బిడ్డను అభినందించారు. నేల పై ఇంద్రధనస్సు ఆవిష్కరించి నట్టు వర్ణ శోభితమైన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి అని అన్నారు. భవిష్యత్తులో అనేక ఉత్సవాలు నిర్వహిస్తామని, నిర్దేశించిన స్థలంలో దేవాలయాన్ని నిర్మించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ ప్రకృతిని పూజించే సంక్రాంతి పండుగ ముగ్గుల వేయడం ద్వారా మహిళల్లోని సృజనాత్మకతను నైపుణ్యం ఆవిష్కృతం అవుతుందని అన్నారు. పండుగలు కుటుంబాల ఐక్యతను, సమాజంలో స్నేహభావాన్ని చాటిచెప్పుతాయి అని అన్నారు. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానంలో రూ.3000, 2000, 1000 బహుమతులను జి పద్మ, కే.జ్యోతిక, ఇ.భార్గవి లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్న మల్లయ్య, ఎం.డి. హబీబ్ హుస్సేన్, పుప్పాల జ్యోతి, హనుమంతరావు, సి.హెచ్ జ్యోతి, ఏం. రాధ, భూముల రామ్మోహన్, హబీ హుస్సేన్, కస్తూరి నాగేశ్వర్, సీపతి బాబురావు, సైండ్ల మొండయ్య, గోపాల్, ఏ.సునీత, కే.జీ.య రాణి, డి.కమల, బి.కళావతి, స్వర్ణలత, స్వప్న, తిరుపతి, రామ్ కుమార్ పాల్గొన్నారు.



# నిరుపేదల గొంతుక దాసరి రాజమ్మ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ బస్తీ ప్రజల హక్కుల కోసం తన గళం వినిపించే మాతృమూర్తి దాసరి రాజమ్మ దశదిన కర్మ ఆదివారం నిర్వహించారు. మండలం లోని మారుమూల గ్రామాల నుంచి మొదలు హైదరాబాద్ నగరం వరకు ప్రముఖులు హాజరై దాసరి రాజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మేడిపల్లి సంపత్, తత్వవేత్త వాసాల రాజు, సీనియర్ నాయకులు సూరిబాబు, పల్లె నర్సింహులు, మాజీ జర్నలిస్ట్ సంగీ రవి మాట్లాడుతూ మందమర్రి మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆనుకొని ఉండే అంబేద్కర్ నగర్ బస్తీ ప్రజల సమస్యల పై దాసరి రాజమ్మ తన గళం వినిపించారని అన్నారు. దశాబ్దాల పాటు బొగ్గు గనుల్లో రక్తం ధారపోసిన కార్మికులు, నిరుపేద కుటుంబాలకు నీడ కోసం, తాగే నీటి కోసం సామాజిక న్యాయం కోసం రాజమ్మ ఉద్యమించిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. రాజమ్మ కుమారులు రాజలింగు, రాజనర్సు అంబేద్కర్ ఆశయ సాధనలో బాధితులకు అండగా నిలిచారని అన్నారు. చదువు అంటే తెలియని రాజమ్మ బస్తీ పిల్లలు చదువుకోవాలని చెప్పే గొప్ప గురువు అని అన్నారు. రాజమ్మ మృతి వారి కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి తీరని లోటు అని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక సేవికులు వీరస్వామి, కొల్లురి కుమార్, ఆటో డ్రైవర్ గౌస్, పవన్, సంగీ సదానందం, జర్నలిస్ట్ రెనికుంట్ల శ్రీనివాస్, బిధునూరి శంకర్, దాసరి ఎల్లయ్యా, తుంగపిండి ఉపేందర్, గడ్డం రవి శ్రీనివాస్, శంకర్ సహా పలువురు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులు అర్పించారు.



# ముగ్గుల పోటీలకు వేళాయే

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రంగుల పండుగ**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతిరెడ్డి**



సంక్రాంతి పండుగ వేళ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రంగుల హరివిల్లు విరియనుంది. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆధ్వర్యంలో మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా భారీ ముగ్గుల పోటీలను నిర్వహించనున్నారు. మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన ఈ పోటీలు ఆడపడుచులందరినీ ఆహ్వానిస్తు నారు.పోటీ వివరాలు:వచ్చే తేది: 13.01.2026 (మంగళవారం) రోజున ఉదయం 10:00 గంటలకు స్థానిక బస్ డిపో ప్రాంగణంలో ఈ సంబరాలు ప్రారంభమవుతాయి. రంగురంగుల రంగవల్లులతో నియోజకవర్గ ప్రతిభను చాటేందుకు మహిళలకు ఇదొక చక్కని వేదికవిజేతలకు బహుమతుల వర్షంపోటీలో అత్యంత ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులుగా పట్టుచీరలను జాజాల సురేందర్ స్వయంగా అందజేస్తారు. మొదటి బహుమతి ఖరీదైన పట్టుచీర రెండవ బహుమతి ఆకర్షణీయమైన పట్టుచీర మూడవ బహుమతి పట్టుచీర ముఖ్య గమనిక: గెలుపోటములతో సంబంధం లేకుండా, ఈ పోటీలో పాల్గొన్న ప్రతీ మహిళకు ఖచ్చితమైన బహుమతి అందజేయబడుతుంది. ఇది మన ఆడపడుచులందరికీ ఇచ్చేగౌరవ పూర్వక కానుక.ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మహిళలు, యువతులు అధిక సంఖ్యలో తరలివచ్చి, తమ ముగ్గుల నైపుణ్యాన్ని ప్రదర్శించి పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేయాలని బిఆర్ఎస్ నాయకులు మరియు నిర్వాహకులు కోరుతున్నారు.ఈ కార్యక్రమాన్ని రెట్టింపు ఉత్సాహంతో దిగ్విజయం చేయాలని ఎల్లారెడ్డి పిఏసిఎస్ చైర్మన్ (మాజీ) ఏగుల నర్సింలు తెలియజేయడం జరిగింది

# ఐ.వి.ఎఫ్ జిల్లా అధ్యక్షునికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

**- తెలంగాణ రాష్ట్ర ఐవిఎఫ్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొండ శైలేందర్ గుప్తా**

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

కామారెడ్డి జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) జిల్లా అధ్యక్షులు శ్రీ ఎర్రం చంద్రశేఖర్ కి ఐవిఎఫ్ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు కొండ శైలేందర్ గుప్తా ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శైలేందర్ గుప్తా మాట్లాడుతూ.. జిల్లాలో ఆర్యవైశ్యుల ఐక్యతకు, సమాజ సేవకు ఎర్రం చంద్రశేఖర్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో వారు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ.వి.ఎఫ్ ప్రతినిధులు మరియు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని చంద్రశేఖర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు.



# కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ కు ఫిర్యాదు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో మొన్న జరిగిన కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ కు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు భూక్యా గబ్బర్ సింగ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ యువజన నాయకులు తమ స్థాయిని మరిచి మాజీ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్న నాయకుడు సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని చెప్పుకొచ్చారు ఏదైనా రాజ్యాంగానికి లోబడి చట్టాన్ని గౌరవించుకుంటూ ముందుకు సాగాలని చెప్పి మాట్లాడారు ఇట్లాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృత్తం అయితే టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని చేపడతామని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో వారితో యువజన విభాగం నాయకులు బత్తుల క్రాంతి,గొల్లం రాజు బత్తుల శ్రావణ్, అజ్మీర చంద్రు, భూఖ్య లక్ష్మణ్, నునావత్ మోహన్, నునావత్ దేవేందర్, లింగంపల్లి వంశీ తోపాటు టిఆర్ఎస్ ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తుల కమలాకర్ తదితరులు ఉన్నారు.



# జిల్లా స్థాయి తైక్వాండో శిక్షణ శిబిరం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

జిల్లా స్థాయి తైక్వాండో శిక్షణ శిబిరాన్ని ఆదివారం మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మందమర్రిలో నిర్వహించారు. సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా నిర్వహించిన శిక్షణ శిబిరంలో 70 మంది విద్యార్థులు హజరయ్యారు. జాతీయ స్థాయిలో పేరుపొందిన శిక్షణ గురువు నాగరాజు ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ క్రీడ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులలో శారీరిక మానసిక ఎదుగుదల తోపాటుగా దృఢంగా ఉంటారని అన్నారు. క్రీడ యొక్క సర్టిఫికెట్స్ విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. నేటి ఆధునిక సాంకేతిక పోటీ ప్రపంచంలో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నిప్పుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కటకం నాగరాజు, అధ్యక్షులు అక్కల రమేష్, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, సీనియర్ మాస్టర్స్ హరికృష్ణ, మాస్టర్ రాజేష్, వినయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు



# యూట్యూబ్ ఆర్టిస్ట్ బిగ్బాస్ షో గంగవ్వకు బీసీ సాధికారిత సంఘం సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో మున్నూరు కాపు పటేల్స్ నిర్వహించిన మూడు రోజుల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విచ్చేసిన మిఱుగురి గంగవ్వ గ్రామము లంబాడిపల్లి, మల్యాల మండలంకు చెందిన యూ ట్యూబ్ ఆర్టిస్ట్ మరియు బిగ్బాస్ షోలో పాల్గొన్న ఆర్టిస్ట్ ను మర్యాదపూర్వకంగా వేములవాడ బీసీ సాధికారిత సంఘం కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది సన్మాన కార్యక్రమంలో పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘము ఉత్తర తెలంగాణ జిల్లాలు, ఇల్లందుల వెంకటేష్ పట్టణ బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లా బీసీ నేతలు చింతలకొటీ రామస్వామి గౌడ్ కత్రోజు ప్రభాకర్ కోరుధాల తిరుపతి తూం రాజు జంపయ్యలు పాల్గొన్నారు.



# నేడు వృద్ధుల డే కేర్ సెంటర్, సీడీపీఓ భవనం ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణంలోని సుభాష్ నగర్ లో ఏర్పాటు చేసిన వృద్ధుల డే కేర్ సెంటర్ తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సెంటర్లను సోమవారం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొంటారు వృద్ధుల మానసిక ఉల్లాసం, భద్రత, సంరక్షణ లక్ష్యంగా 'ప్రణామం' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 37 మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి, హన్మకొండ జిల్లాల్లో రెండేసి చొప్పున, మిగిలిన 29 జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేసే ఈ డే కేర్ సెంటర్లలో లైబ్రరీ, ఇండోర్ గేమ్స్, టీవీ, ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్లు అందుబాటులో ఉంటాయి. లబ్ధిదారులకు ఉచితంగా స్నాక్స్ అందించనున్నారు. ప్రతి సెంటర్ ఏర్పాటు, నిర్వహణ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

**వేములవాడలో సీడీపీఓ భవనం ప్రారంభం**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ సీడీపీఓ భవనాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు.

# ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ అర్బన్ మండలం పరిధిలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు 07 లక్షల 95 వేల,వేములవాడ అర్బన్ మండల పరిధిలోని 30 మంది లబ్ధిదారులకు 8 లక్షల 91 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పంపిణీ చేశారు.



# హౌసింగ్ బోర్డ్ కన్యకా పరమేశ్వరి నూతన అధ్యక్షులు

-18వ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన మంచి రవి...

**నీలగిరి వార్త ప్రతినిధి వార్త**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదివారం రోజువాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘం, హౌసింగ్ బోర్డు కాలనీ, కామారెడ్డి ఎన్నికల్లో గౌరవనీయమైన పదవులకు క్రింది వారు ఎన్నికయ్యారు:అధ్యక్షులు: మంచి రవి (18వ సారి) ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. కార్యదర్శి: రేనికిండి ఆనంద్ఆర్థిక కార్యదర్శి: పప్పుల రవిందర్ వీరి నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి సాధించాలి మరియు సమాజ సేవలో కొత్త మైలురాళ్లు చేరుకోవాలని కోరుకుంటూ, ఎన్నికైన అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.



# అట్టహాసంగా 3వ పటేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ముగింపు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మూడు రోజులు జరిగిన మ్యాచ్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం ఉత్సాహంగా పాల్గొన్న 35 పటేల్ క్రికెట్ జట్లు రాష్ట్ర వ్యాప్త పటేల్ క్రికెట్ 3వ ప్రీమియర్ లీగ్ పటేల్ యూత్ ఫోర్స్ టోర్నమెంట్ హట్టహాసంగా ముగింపు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వర్గీయ వంగవీటి రంగ కుమార్తె అయిన వంగవీటి ఆశాకిరన్ రంగ కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం గారు ,మొన్నూరు కాపు గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ అమెరికా సంఘాని రజనీకాంత్ ,రుద్ర సంతోష్ కుమార్ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ నాయకులు హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య హాజరయ్యి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని ఒక్క తాటిపైకి చేర్చుట కోసం ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నాం అని తెలిపారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 35 టీంలు నమోదు చేసుకున్నారని తెలిపారు. కావున యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు .ముఖ్య అతిథిగా పాల్గొన్న వంగవీటి ఆశాకిరన్ రంగ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సోదరులను ఒక్కతాటిపైకి తేవడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నందుకు నిర్వాహకులకు అభినం దనలు తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ లు నిర్వహించడం వల్ల యువతలో చైతన్యం వస్తుందని తెలిపారు.గెలుపొందిన జట్లకు ప్రథమ,ద్వితీయ బహుమతులను అందజేసే అవకాశం కల్పించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఫైనల్లో మ్యాచ్లో రామగుండం టీమ్ ప్రథమ బహుమతి,ద్వీ బహుమతి బోయినిపెల్లి టీంలు విజేతలుగా నిలిచిన బహుమతులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో బొప్ప దేవయ్య మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు,చల్ల హరిచరన్ మున్నూరు కాపు జిల్లా నేత,కూరగాయల కొమురయ్య జిల్లా మున్నూరు కాపు సంఘం నేత,జిల్లా కాపు సంఘం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి శంకర్, పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు,డాక్టర్ బండారి రాజ్ కుమార్ మెడికల్ అసోసియేషన్ నాయకులు, ఇప్పపూల అజయ్ మాజీ కౌన్సిలర్ ,





మారం కుమార్ మాజీ కౌన్సిలర్,నామాల పోశెట్టి మాజీ కౌన్సిలర్ ,తడగొండ మాజీ సర్పంచ్ చందం రమేష్, సాయి చరణ్, సంపత్ కుమార్,మడ్లపెల్లి శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్,చిందం కుమార్, అమిటి షెట్టి బమ్ రెడ్డి,ఎర్రం చందన్ కుమార్, గోస్కుల రమేష్,సాగర్ల స్వామి, రాచమల్ల సుగునాకర్,వంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి వైశ్యుల ఐక్యతే మా బలం.. ప్రమాణ స్వీకార మహోత్సవ విజయంతో ఎల్లారెడ్డిలో నూతన చరిత్ర - సిద్ధి శ్రీధర్

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం చరిత్రలో నిన్నటి రోజు ఒక సువర్ణ అధ్యాయమని, ఆర్యవైశ్యుల ఐక్యతను చాటుతూ ప్రమాణ స్వీకార మహోత్సవం దిగ్విజయంగా పూర్తయిందని సిద్ధి శ్రీధర్ ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించి, విజయవంతం చేసిన ప్రతి ఒక్క ఆర్యవైశ్య కుటుంబ సభ్యునికి ఆయన పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్య అతిథుల ప్రశంసలు శాసనసభ్యులు మదన్మోహన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమానికి వన్నె తెచ్చారని, వారితో పాటు రాష్ట్ర స్థాయి ప్రముఖులు కైలాస శ్రీనివాసరావు గుప్తా, యాద నాగేశ్వరరావు గుప్తా, జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా, మాజీ జిల్లా అధ్యక్షులు వంగపల్లి నాగభూషణం గుప్తా, కంచర్ల లింగం గుప్తా, ముత్యపు వీరేశలింగం గుప్తా నూతన కార్యవర్గాన్ని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారని సిద్ధి శ్రీధర్ పేర్కొన్నారు. మండల స్థాయిలో ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహించడం ఎల్లారెడ్డి వైశ్యులకే సాధ్యమని అతిథులు కొనియాడడం మనందరి గౌరవాన్ని పెంచిందని ఆయన అన్నారు.సమిష్టి కృషితోనే సాధ్యంఈ సందర్భంగా సిద్ధి శ్రీధర్ మాట్లాడుతూ.. "పట్టణంలో 100కు పైగా ఫ్లెక్సీల ఏర్పాటుతో మన బలాన్ని చాటాం. ఇది కేవలం ఒకరిద్దరితో సాధ్యమైనది కాదు, మనమందరం కలిసికట్టుగా కృషి చేయడం వల్లే ఈ అద్భుతం జరిగింది. ముఖ్యంగా అతిథులు రావడం ఆలస్యమైనా, గంటల తరబడి వేచి ఉండి సహకరించిన ఆడపడుచులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు" అని తెలిపారు.భవిష్యత్తు కార్యాచరణ:"మనమంతా ఒకే కుటుంబ సభ్యులం. సంఘంలో ఎవరికి ఏ చిన్న



ఆపద వచ్చినా అందరం అండగా ఉందాం. నూతన కార్యవర్గం పనితీరులో పెద్దలు, సలహాదారులు ఇచ్చే సూచనలను శిరసావహిస్తాం. ఇదే ఐక్యమత్యంతో వైశ్య సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను" అని సిద్ధి శ్రీధర్ ఆకాంక్షించారు.

# జర్నలిజానికి వన్నెతెచ్చే జర్నలిస్టులకు అండగా ఉంటాం

- అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయనే ప్రచారం వాస్తవం కాదు
- గతంలో కంటే ఎక్కువగానే అక్రిడిటేషన్ల మంజూర్లు
-ఏకార్డుకైనా అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయిలి
- జర్నలిస్టు సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం
- జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తాంలిలి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం
- 14 జర్నలిస్టు సంఘాలతో సమావేశం నిర్వహించిన
-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జర్నలిజం గౌరవాన్ని నిలబెట్టి ఆ వృత్తికి వన్నెతెచ్చే జర్నలిస్టులందరికీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్నివిధాలా అండదం డగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏ ఒక్కరి గౌరవాన్ని తగ్గించాలని గాని, చిన్న బుచ్చాలనిగాని తమ ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని స్పష్టం చేశారు. జీవో 252 పై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో 14 జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ సమావేశంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని వారు ప్రస్తావించిన అంశాలను విజ్ఞప్తులను పరిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. గతంలో ఉన్న సుమారు 23వేల అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య కంటే ఈ సారి ఇచ్చే కార్డుల సంఖ్య ఎక్కువ ఉంటుందని వెల్లడించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటివరుసలో ఉందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలనే సదుద్దేశంతో శాస్త్రీయ పద్దతిలో అధ్యయనం చేయడం జరిగిందని పలు మార్లు సమావేశాలు నిర్వహించామని అంతేగాక దేశ వ్యాప్తంగా ఉన్ననియమ నిబంధనలను పరిశీలించడం జరిగిందని ఫలితంగా కొత్త కార్డుల మంజూరులో కొంత జాప్యం జరిగిందని అన్నారు. మీడియా కార్డుకు, అక్రిడిటేషన్ కార్డుకు ఎలాంటి వ్యత్యాసం లేదని అక్రిడిటేషన్ కార్డుదారులకు ప్రభుత్వ పరంగా అందే ప్రతి ప్రయోజనం మీడియా కార్డుదారులకు కూడా అందుతాయని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని మరోమారు స్పష్టం చేశారు. తాము అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో ఎటువంటి భేషజాలకు పోవడం లేదని కానీ ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు గాను ప్రభుత్వ పరంగా సర్క్యులేషన్, ఇతర సంబంధిత వివరాలను ఖచ్చితంగా సేకరిస్తామని, ఛార్టెడ్ అకౌంటెంట్ సర్టిఫికేట్ల పరిశీలన కూడా చేస్తామని దీనివలన అసలైన పత్రికలు, పాత్రికేయలకు న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో మండలానికో విలేకరి ప్రాతిపదికన గాక జనాభా వారీగా అక్రిడిటేషన్లు మంజూరు చేస్తే ఎలా ఉంటుందన్న విషయంలో కూడా ఆలోచిస్తామని , దీనిపై పాత్రికేయ సంఘాలు స్పందించాలని అన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఉర్దూ జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామనిక్రీడా, సాంస్కృతిక, క్రైమ్, కేబుల్ టీవీ తదితర విభాగాల పాత్రికేయులకు అక్రిడిటేషన్ సౌకర్యం తప్పక ఉంటుందని స్పష్టం చేశారు.మహిళా జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు అక్రిడిటేషన్ కార్డుల జారీలో ప్రత్యేక కోటా కేటాయిస్తామని హామీ ఇచ్చారు.దేశంలోని తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే డిజిటల్ మీడియా కార్డులు మంజూరు చేశామని తెలియజేశారు. సమావేశంలో పలువురు పాత్రికేయ సంఘాల ప్రతినిధులు ఇండ్ల స్థలాలు, పెన్షన్, బస్పాసులు, పాత్రికేయులకు బీమా తదితర అంశాలను ప్రస్తావించగా మంత్రి పొంగులేటి సావధానంగా వారికి సమాధానమిచ్చారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాంలిజర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశంపై కొంతమంది ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై మంత్రి గారు స్పందిస్తూ..తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశాన్ని పరిష్కరించి జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి భూమిని అప్పగించడం జరిగిందన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఈ అంశాన్ని కొట్టివేయడంతో సమస్య మొదటికి వచ్చిందని అయినా కూడా ఇండ్ల స్థలాల విషయంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటుందని అన్నారు.ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ఎటువంటి కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, ఐ&పిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి - నిరుపేదల వైద్య చికిత్సకి ఆర్థిక భరోసా

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కొవ్వూరు పట్టణానికి చెందిన ఆరుగురు సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 1,84,114/-ల విలువగల చెక్కులను లబ్ధిదారులకు కూటమి నాయకులతో కలిసి శాసన సభ్యులు అందజేశారు ఈ సంధర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించడం జరిగిందని. ఈవిడతగా 59 మంది లబ్దిదారులకు గాను రూ. 18 లక్షలు మజూరు అయ్యాయని వారికి కూడా చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ



మద్దిపట్ల శివరామ కృష్ణ , నాయకులు సూరపని చిన్ని , సూర్యదేవర రంజిత్ కుమార్ కొవ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు అర్జిల్లి రామకృష్ణ సిద్దా దుర్గా ప్రసాద్ , వేమగిరి వెంకట్రావు , కళాధర చక్రవర్తి , పిల్లలమర్రి మురళి కృష్ణ , బీవీ ముత్యాలరావ్ , కొప్పాక జవహర్ , మారిసెట్టి సతీష్ , బర్ల శ్రీను , బొబ్బిలి పెరరాజు గుత్తా వెంకటరమణ , జొన్న బాలకృష్ణ , గెల్లా సురేష్ బొల్లా నాగు వగల ప్రతాప్ కుటమి నాయకులుపాల్గొన్నారు.

# వలసపాలకులకు వెన్నెముక వణికించిన రేనాటి వీరుడు ఒడ్డే ఓబన్నకు ఘన నివాళులు

**మార్కాపురంజిల్లా జనవరి 11నీలగిరివార్తప్రతినిధి.**

వలస పాలకులైన బ్రిటిష్ అధికారులకు ఎదురొడ్డి పోరాడిన తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు రేనాటి బిడ్డ ఒడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాన్ని మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.రాయవరం యూత్, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఒడ్డే ఓబన్నకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య పోరాట చరిత్రను వక్తలు గుర్తు చేశారు.రేనాటి సీమ (నేటి కడప జిల్లా) నోస్సం గ్రామానికి చెందిన ఒడ్డే ఓబన్న, ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు జెండా ఎగురవేసి స్వాతంత్ర్య ఉద్యమానికి బీజం వేశారు. ఆంగ్లేయులను హడలెత్తించిన ధైర్యవంతుడిగా ఆయన చరిత్రలో నిలిచారని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.వెంకటేశ్వర్లు, డి.పెద్ద మల్లయ్య, డి.చిన్న మల్లయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, వి.శివ, బి.శ్రీనివాసులు, బి.వెంకటేశ్వర్లు, పి.దుర్గారావు, టి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే యూత్ సభ్యులు, పెద్దలు, బీసీ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై "ఒడ్డే ఓబన్న జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు.ఈ తరానికి ఆయన పోరాట స్ఫూర్తి ఆదర్శంగా నిలవాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు.



# ఉపాధి హామీ చట్టానికి విరుద్ధమైన వి.బిజి రామ్ చట్టాన్ని రద్దు చేయాలి ఒంగోలులో కాంగ్రెస్ నిరాహార దీక్ష

**మార్కాపురం జిల్లా జనవరి 11 నీలగిరి వార్తా ప్రతినిధి**

ప్రకాశం జిల్లా ప్రధాన కేంద్రమైన ఒంగోలు పట్టణంలోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి విరుద్ధంగా తీసుకువచ్చిన వి.బిరామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా కొత్త చట్టాన్ని తీసుకురావడం ప్రజావ్యతిరేక చర్య అని విమర్శించారు. ఉపాధి అవకాశాలను తగ్గించే ఏ విధమైన చట్టాలనైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.ఈ నిరాహార దీక్షలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు షేక్ రెహానా బాను, మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, షేక్ అబ్దుల్లా, షేక్ ఖాసిం, షేక్ నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మండల, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమాలను



మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు పేకాట తదితరి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు. ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ కోడి పందాలు పట్ల హైకోర్టు ఆంక్షలు ఉన్నాయని, కోడిపందాలు నిర్వహణ చట్ట రీత్యా నేరంగా పరిగణిస్తా మని వాటి జోలికి వెళ్ల వద్దని ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి తాళ్లపూడి మండలం లో కోడి పందాల నిర్వహణ పట్ల తాళ్లపూడి తహశీల్దార్ అధ్యక్షతన మండల, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేశారని, ఎల్లవేళలా నిఘా కొనసాగుతుందని, డ్రోన్ పర్యవేక్షణ, నిఘా కూడా ఏర్పాటు చేశామని ఎస్సై హెచ్చరించారు. కాగా ఇప్పటి కె 80 మంది పై బైండోవర్ కేసులు పెట్టామని అన్నారు. ఈ నేపధ్యం లోనే ఆదివారం ఉదయం కొవ్వూరు రూరల్ సి.ఐ విజయబాబు తాళ్లపూడి మండలాన్ని సందర్శించా రని, కొన్ని చోట్ల ఏర్పాటు చేసిన బరులు కూడా తీయించి వేసినట్లు ఎస్సై తెలిపారు.



# సంక్రాంతి ప్రయాణికుల దోపిడీకి చెక్ ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై రవాణా శాఖ కఠిన చర్యలు

**మార్కాపురంజిల్లాజనవరి 11 నీలగిరి వార్తప్రతినిధి**

సంక్రాంతి పండగ నేపథ్యంలో దూర ప్రాంతాల నుంచి సొంత ఊర్లకు పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తున్న పరిస్థితుల్లో ఏర్పడే అధిక డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్రావెల్ బస్సులు అధిక ధరలకు టికెట్లు విక్రయించకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని రవాణా శాఖ కమిషనర్ మణికుమార్ సిన్హా తెలిపారు. ఈ విషయాన్ని మార్కాపురం జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి వై. చందన వెల్లడించారు.ఈ క్రమంలో మార్కాపురం జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. మాధవరావు ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధిస్తామని డ్రైవర్లను హెచ్చరించారు.అలాగే బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులను అడిగి టికెట్ ధరల వివరాలు తెలుసుకున్నారు. ఆర్టీసీ నిర్దేశించిన ధరలకు గరిష్టంగా యాభై శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని, అంతకంటే ఎక్కువ ధరలకు టికెట్లు అమ్మితే ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ స్పష్టం చేసింది.జిల్లాలో ఆర్టీజీఎస్, అభిబస్, రెడ్ బస్ వంటి ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా బస్సు టికెట్ ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, అధిక ధరలు వసూలు చేసిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని అధికారులు తెలిపారు. సంక్రాంతి పండగ ముగిసే వరకు ప్రతిరోజూ ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై చెకింగ్ నిర్వహిస్తామని






వెల్లడించారు.

# జూద క్రీడలు వద్దు సంప్రదాయ క్రీడలే ముద్దు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు సంక్రాంతి నైపద్యంలో జుద క్రీడలు వద్దని సాంప్రదాయ క్రీడలే ముద్దని కొవ్వూరు పట్టణ ప్రధాన కూడలిలో పోలీసువారి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.కోడిపందాలు, జూదం, గుండాట నిర్వహించవద్దని, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సాంప్రదాయమైన క్రీడల పోటీల్లో ప్రజలు పాల్గొవాలని కొవ్వూరు పట్టణ పోలీసులు ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. అనంతరం ఆటో ద్వారాప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు సంక్రాంతి అంటే మన సంస్కృతి సాంప్రదాయ ప్రతిబింబించే పండుగ అని, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండి పండుగ జరుపుకోవాలని ప్రజలకువిజ్ఞప్తి చేస్తున్నారు.






# 2026 వరద సీజన్ నాటికి వెలుగొండ నీరు విడుదల చేయాలి ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని రైతు సంఘం డిమాండ్

**మార్కాపురంజిల్లాజనవరి 11 నీలగిరి వార్తప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మార్కాపురం జిల్లా కార్యకర్తల సమావేశం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం దోర్నాల మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా పమిడి వెంకట్రావు మాట్లాడుతూ, పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని కరువు నుంచి బయటపడేయడానికి, రైతుల ఆత్మహత్యలను నివారించడానికి శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి నీటిని విడుదల చేయడమే తక్షణ అవసరమని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి విషయంలో గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రస్తుత పాలకులు కూడా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ మాటలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వెలిగొండ ప్రాజెక్టును ఉపయోగించుకోవడం అన్ని రాజకీయ పార్టీలకు అలవాటుగా మారిందని అన్నారు.కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టులోని రెండు సొరంగాలను పూర్తి చేసి, నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నష్టపరిహారం చెల్లించి 2026 వరద సీజన్ నాటికి నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టును తరచూ సందర్శిస్తూ హడావుడి చేస్తున్నారని, కానీ క్షేత్రస్థాయిలో పనులు వేగంగా సాగడం లేదని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, 2026 వరద సీజన్ నాటికి తప్పనిసరిగా నీరు విడుదల చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఇవ్వాల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నష్టపరిహారాన్ని మార్చిఏప్రిల్ నాటికే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మాట నిలబెట్టుకోకుండా మళ్లీ వాయిదాలు వేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. అలాగే రైతులు, ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రజాసంఘాల పట్ల ప్రభుత్వం దురుసు ప్రవర్తన మానుకో




వాలని అన్నారు. అక్రమ నిర్బంధాలు, అక్రమ కేసులు ప్రజాభిప్రాయాన్ని అణచివేయడమేనని వ్యాఖ్యానించారు. రైతు సంఘం రాష్ట్ర నాయకుడు అప్పల రాజుపై పీడీ యాక్ట్ విధించి జైలుకు పంపడం ఇందుకు నిదర్శనమని, నిర్బంధాలతో ప్రజల గొంతు నొక్కడం సాధ్యం కాదని ప్రభుత్వం గమనించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దగ్గుపాటి సోమయ్య, సీనియర్ నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, మార్కాపురం మండల కార్యదర్శి గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, పెద్దా రవీడు మండల కన్వీనర్ దొడ్డ సుబ్బారెడ్డి, కార్యకర్తలు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, వెన్న శ్రీనివాసరెడ్డి, బోగెం రామకృష్ణ, దుగ్గిరామయ్య, జానపాటి సుబ్బయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.